

పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే
ధర్మపురి చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక 2లో

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య   సంచలన దినపత్రిక



పేదరిక నిర్మూలనకు
రూ.1,876 కోట్లు

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్  సంపుటి : 03  సంచిక : 362  ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య  పేజిలు : 08,  మంగళవారం 17-02-2026  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోంది

**గేట్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి ఏపీ సిద్ధం: మంత్రి లోకేశ్**

గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు.

సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు.



గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోందని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో

### లడ్డుపై విషప్రచారం చేసింది మీరే...

## దాడులు చేసేది మీరే.

**'ఏపీలో లా అండ్ ఆర్డర్ లేదు'**

ఏపీలో లా అండ్ ఆర్డర్ లేదని మండిపడ్డారు మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు.

గత కొంతకాలంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై జరుగుతున్న దాడుకు ఇందుకు ఉదాహరణ అని ధ్వజమెత్తారు.

'అంబటి రాంబాబు ఇల్లు, ఆఫీసుపై దాడి ఆటవికం, అరాచకం. లడ్డుపై కూటమి ప్రభుత్వం చేస్తున్న విష ప్రచారాన్ని అంబటి ప్రశ్నించారు.



గుంటూరు: ఏపీలో లా అండ్ ఆర్డర్ లేదని మండిపడ్డారు మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు. గత కొంతకాలంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై మిగతా 2లో

### 'లోకేష్, పవన్ పిల్లలకు కూడా ఇదే భోజనం తినిపించాలి'



- నాసిరకం భోజనంతో ఇక్కడ పిల్లలకు చనిపోతుంటే శ్రీలంక వెళ్లి క్రికెట్ చూస్తున్న లోకేష్..
- ఏపీలోని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మరణాలపై సీఐడీ విచారణ జరపాలని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు డిమాండ్ చేశారు.
- బిల్‌గేట్స్‌తో కూడా హాస్టల్ విద్యార్థుల భోజనం తినిపించగలవా చంద్రబాబూ? అని నిలదీశారు.

ఏపీలోని సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మరణాలపై సీఐడీ విచారణ జరపాలని వైఎస్సార్‌సీపీ నేత, మిగతా 2లో

## రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు

**యూఎస్, ఈయూ వాణిజ్య ఒప్పందాలపై కాంగ్రెస్ ఆరోపణలు ఖండించిన అమిత్ షా**

**రైతు, పాడి, మత్స్య రంగాలకు పూర్తి రక్షణ కల్పించామని వెల్లడి**

**యూపీఏ, ఎన్డీయే వ్యవసాయ బడ్జెట్లను పోల్చిన హోంమంత్రి**

**విషయంపై చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్**



అమెరికా, యూకే, ఈయూతో వాణిజ్య ఒప్పందాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపణలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం తీవ్రంగా ఖండించారు. రాహుల్ రైతులను తప్పుదోవ పట్టించడంతో పాటు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఆయనకు చేతనైతే బహిరంగ చర్చకు రావాలని మిగతా 2లో

బిల్ గేట్స్‌తో మళ్లీ సమావేశం కావడంపై సీఎం చంద్రబాబు స్పందన

అప్పుడు ఐటీ విజన్.. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంపై చర్చించామని వివరణ

అమరావతి సచివాలయంలో నా విజన్‌ను ఆయనకు వివరించానన్న చంద్రబాబు

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తామని ఉద్ఘాటన

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ ప్రఖ్యాత దాతృత్వవేత్త బిల్ గేట్స్ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు.

అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌పై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు.

రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొని, రాష్ట్ర ప్రాధాన్యతా రంగాలపై బిల్ గేట్స్‌కు వివరించారు.

ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు.

1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసి ఐటీ రంగానికి సంబంధించిన తన విజన్‌ను పంచుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు.

"1997లో నేను తొలిసారి మిస్టర్ బిల్ గేట్స్‌ను కలిశాను. అప్పుడు ఆయనకు నా ఐటీ విజన్‌ను వివరించాను.

### అప్పుడు ఐటీ విజన్.. ఇప్పుడు

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం

**ఆర్టీజీఎస్‌ను సందర్శించిన బిల్ గేట్స్..**

**ఆర్టీజీఎస్ సెంటర్ చూసి ఫిదా..**

**చంద్రబాబు విజన్‌పై ప్రశంసల జల్లు!**

**1997లో తొలిసారి బిల్ గేట్స్‌ను కలిశాను**

**టెక్నాలజీ వినియోగంపై ఆరా**



ఆ రోజు ఒక టెక్నాలజీ ఎకోసిస్టమ్‌ను నిర్మించడంపై మా మధ్య మొదలైన సంభాషణ, ఇప్పుడు ఒక విస్తృత లక్ష్యంగా రూపాంతరం చెందింది

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ ప్రఖ్యాత దాతృత్వవేత్త బిల్ గేట్స్ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌పై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మిగతా 2లో

### దేశంలోనే అగ్రగామిగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ




ప్రధాని నరేంద్ర మోదీ అండదండలతో సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన సాధారణ బడ్జెట్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రవేశ పెట్టిన వ్యవసాయ బడ్జెట్ హర్షణీయమని ఎమ్మెల్సీ నాగబాబు అన్నారు. మిగతా 2లో

## ఏఐ లీడర్‌గా ఉండేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయి

పూర్తిస్థాయిలో ఏఐ లీడర్‌గా ఉండేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయని ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ అన్నారు.

మనదేశంలో గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ జరగానికి కొన్ని గంటల ముందు శామ్ ఆల్ట్‌మన్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం.



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ఒక పూర్తిస్థాయి లీడర్‌గా ఎదిగే సత్తా ఉందని చాట్‌జీపీటీ సృష్టికర్త 'ఓపెన్‌ఏఐ' సీఈవో శామ్ ఆల్ట్‌మన్ ప్రశంసించారు. మిగతా 2లో

## ఆంక్షలు ఎత్తేస్తే.. డీల్ చేసుకుంటాం.. యూఎస్‌కు ఇరాన్ భారీ ఆఫర్

న్యూక్లియర్ ప్రోగ్రాం విషయంలో కాంప్రమైజ్ అయ్యేందుకు ఇరాన్ అంగీకరించింది.

ఈ విషయంలో యూఎస్‌తో డీల్ చేసుకునేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.



న్యూక్లియర్ ప్రోగ్రాం విషయంలో కాంప్రమైజ్ అయ్యేందుకు ఇరాన్ అంగీకరించింది. ఈ విషయంలో యూఎస్‌తో డీల్ చేసుకునేందుకు కూడా మిగతా 2లో

### 'ఏపీలోనిరంకుశ పాలన సాగుతోంది'



- ఏపీలో నిరంకుశ పాలన సాగుతోందని ధ్వజమెత్తారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.
- కూటమి ప్రభుత్వ పాలనలో విఫలమైందన్నారు. తమ తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికి కూటమి నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.

ఏపీలో నిరంకుశ పాలన సాగుతోందని ధ్వజమెత్తారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి. కూటమి ప్రభుత్వ పాలనలో విఫలమైందన్నారు. తమ తప్పిదాలను కప్పి పుచ్చుకోవడానికి కూటమి నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దాలను ఏ ఒక్కటీ నెరవేర్చలేదని మండిపడ్డారు. 'ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను తప్పించుకోవడానికి మిగతా 2లో

అందుకే తమిళనాడు, కర్ణాటక నుంచి ఆహ్వానం

జనసేన రాష్ట్రానికో, ప్రాంతానికో పరిమితం కాదు

పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం

రూ.2 కోట్లు విరాళం అందించిన అధినేత పవన్

'పార్టీలో నాయకుడిగా ఎదగాలనుకొనేవారు క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్త కష్టాన్ని గుర్తించాలి. పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతగా మారి పనిచేయాలి.

అప్పుడే వారు సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారు' అని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

ఎహా శివరాత్రి సందర్భంగా ఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

పార్టీ తొలి సభ్యత్వం తీసుకున్న ఆయన కార్యకర్తల బీమా కోసం రూ.2 కోట్ల విరాళం చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి మనోహర్‌కు అందజేశారు.

జనసేన ఐదో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి మొదలవుతుందని, పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం ఒకవారం ముందు నుంచే ప్రారంభమవుతుందని పవన్ తెలిపారు.

'ఏ వ్యవస్థ అయినా మనుగడ సాధించాలంటే నిబద్ధత, నిజాయతీ కలిగిన నాయకత్వం చాలా అవసరం. జనసేన పార్టీకి వందలు, వేల మంది అవసరం లేదు.

### యువశక్తి అనే ఇంధనం మీదే

## పార్టీ నడుస్తోంది

**కార్యకర్త కష్టాన్ని గుర్తిద్దాం**

**పార్టీకి లక్షల మెదళ్లను కదిలించేవాళ్లు కావాలి**

**జనసేన పార్టీ భావజాలం చాలా బలమైనది**



జనసైనికుడికి, పార్టీ నాయకులకు మధ్య సమన్వయకర్తగా, పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, కొత్త రక్తాన్ని తీసుకొచ్చి, సభ్యత్వ నమోదు చేయించే వారిని సాధక్‌గా, జనసేన చేస్తున్న ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమ వంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధో సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని ప్రదాతగా వ్యవహరిస్తాం' అని పవన్ పేర్కొన్నారు.

పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతగా మారి పనిచేయాలి. అప్పుడే వారు మిగతా 2లో

## బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లండి



- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పల్లా పిలుపు
- రాష్ట్ర అసెంబ్లీ లో 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.
- మొత్తం వివిధ అవసరాలకు రూ.3.32 లక్షల కోట్లకుపైగానే కేటాయింపులు జరిపింది. అయితే ఈ బడ్జెట్‌పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేస్తోంది. మిగతా 2లో

## ఏఐ లీడర్‌గా ఉండేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయి

అందుకు అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయని అన్నారు. భారత్‌లో చాట్‌జీపీటీని వారానికి 10 కోట్ల మంది యాక్టివ్ యూజర్లు ఉపయోగిస్తున్నారని, ఇది తమకు ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అని ఆయన వెల్లడించారు.ఫిబ్రవరి 16 నుంచి న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభం కానున్న 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక మీడియా కథనంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా తర్వాత భారత్‌లోనే తమకు అత్యధిక యూజర్లు ఉన్నారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక విద్యార్థి యూజర్లు కూడా భారత్ నుంచే ఉన్నారని, శాస్త్రీయ పరిశోధనల కోసం ఉద్దేశించిన 'ప్రిజమ్' అనే ఉచిత టూల్ వినియోగంలో భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని వివరించారు.వచ్చే వారం తాను భారత్‌లో పర్యటించనున్నట్లు ఆల్ట్‌మన్ తెలిపారు. ఏఐని "భారత్‌లోనే, భారత్‌తోనే, భారత్ కోసమే" అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. గతేడాది ఢిల్లీలో తొలి కార్యాలయాన్ని ప్రారంభించామని, ఈ ఏడాది కార్యకలాపాలను మరింత విస్తరించాలని యోచిస్తున్నట్లు చెప్పారు.

## ఆంక్షలు ఎత్తేస్తే.. డీల్ చేసుకుంటాం.. యూఎస్‌కు ఇరాన్ భారీ ఆఫర్

తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.అయితే ఇలా చేయాలంటే తమపై అమెరికా విధించిన ఆంక్షలన్నీ ఎత్తేయాలని షరతు విధించింది. ఇరాన్ డిప్యూటీ ఫారెన్ మినిస్టర్ మజీద్ తఖ్త్ రావాంచీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. దీంతో ఇప్పుడు నిర్ణయం అమెరికా చేతుల్లో ఉందని, వారికి డీల్ కావాలో వద్దో యూఎస్ నిర్ణయించుకోవాలని రావాంచీ అన్నారు. 'వాళ్లలో నిజాయితీ ఉంటే డీల్ జరుగుతుందని నమ్ముతున్నా.ఆంక్షలు ఎత్తేస్తామంటే న్యూక్లియర్ ప్రోగ్రాంపై పరిమితులు విధించేందుకు మా దేశం సిద్ధంగా ఉంది' అని ఆయన స్పష్టంచేశారు. ఈ డీల్‌పై చర్చలను ఇరాన్ సాగదీస్తోందని, ఏ నిర్ణయం తీసుకోవడం లేదని ఇంతకాలం అమెరికా ఆరోపణలు చేసింది. ఇరాన్‌తో డీల్ చేసుకోవడం చాలా కష్టంగా ఉన్నట్లు ఇటీవలే యూఎస్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో కూడా అన్నారు. ఇరాన్ తాజా ప్రకటనతో ఈ డీల్ జరుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.అమెరికా- ఇరాన్ అణుచర్చల విషయంపై ఇరాన్ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అణుచర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. అయితే ఆ విషయంలో బంతి ఇంకా అమెరికా కోర్టులోనే ఉందని అంతర్జాతీయ మీడియాకు తెలిపారు.ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే.

## 'లోకేష్, పవన్ పిల్లలకు కూడా ఇదే భోజనం తినిపించాలి'

మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు డిమాండ్ చేశారు. నాసిరకం భోజనంతో ఎంతమంది పిల్లలని చంపుతారని ప్రశ్నించారు. బిల్‌గేట్స్‌తో కూడా హాస్టల్ విద్యార్థుల భోజనం తినిపించగలవా చంద్రబాబూ? అని నిలదీశారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మీడియాతో మాట్లాడిన సుధాకర్‌బాబు.. ఏపీలో సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు పెడుతున్న నాసిరకం భోజనంపై ధ్వజమెత్తారు. 'మీ పిల్లలాంటి వారు కాదా మా పిల్లలు?, లోకేష్, పవన్ కళ్యాణ్ పిల్లలకు ఇదే భోజనం పెట్టాలి. కూటమి ప్రభుత్వం వచ్చాక 900 మంది విద్యార్థులు అనారోగ్యంతో ఆస్పత్రి పాలయ్యారు. సంక్షేమ హాస్టల్‌లో చదువుకునే పిల్లలకు పురుగులతో కూడిన భోజనం పెట్టం ఏంటి?, హాస్టల్స్‌లో ఉండే వారిని వెలివేసినట్టుగా ప్రభుత్వ పనితీరు ఉంది. గొప్పలు చెప్పుకునే చంద్రబాబు బిల్‌గేట్స్‌తో హాస్టల్‌లో భోజనం తినిపించగలరా?, దగ్గర్లో ఉన్న ఏ హాస్టల్‌లో ఐనాసరే ఆకస్మిక తనిఖీకి తీసుకెళ్ళాలి. మా ప్రభుత్వ హయాంలో రోజుకొక రీతిలో భోజనం పెట్టారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక అంటరానితనంతో వ్యవహరిస్తున్నారు. ఏ.కొండూరులో ఎలుకలు కలిచి విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు. చంద్రబాబుకు పేద విద్యార్థులంటే ఎందుకంత చిన్నచూపు?, ఇది కచ్చితంగా మానవ హక్కులను ఉల్లంఘించటమే. 900 మంది విద్యార్థులు ఆస్పత్రులు పాలయిన వైనంపై చర్చ కు సిద్ధం. విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతుంటే లోకేష్ క్రికెట్ చూడటానికి కొలంబో వెళ్లాడా?, ప్రత్యేక విమానాల ఖర్చులో పది శాతం హాస్టల్స్ కి పెట్టినా విద్యార్థులకు మంచి భోజనం దొరికేది.

## బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లండి

రాష్ట్ర అసెంబ్లీ లో 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మొత్తం వివిధ అవసరాలకు రూ.3.32 లక్షల కోట్లకుపైగానే కేటాయింపులు జరిపింది. అయితే ఈ బడ్జెట్‌పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేస్తోంది. ఈ నేపథ్యంలో స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక దిశానిర్దేశం చేశారు.బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బడ్జెట్‌లో జరిపిన కేటాయింపులను అంశాల వారీగా వివరించాలని చెప్పారు. జగన్ ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిన రాష్ట్రాన్ని పురోగతిలోకి తీసుకొచ్చే దిశగా ఈ బడ్జెట్ ఉందని ప్రజలకు చెప్పాలని పల్లా తెలిపారు. అభివృద్ధి- సంక్షేమం- సంపద సృష్టించేందుకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతోందన్నారు. విజన్ 2047 లక్ష్యాన్ని రూపొందించేలా ఈ బడ్జెట్‌ను రూపొందించారని టీడీపీ రాష్ట్ర పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు.

## దేశంలోనే అగ్రగామిగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ

ప్రధాని నరేంద్ర మోదీ అండదండలతో సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన సాధారణ బడ్జెట్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రవేశ పెట్టిన వ్యవసాయ బడ్జెట్ హర్షణీయమని ఎమ్మెల్సీ నాగబాబు అన్నారు.కూటమి ప్రభుత్వం లక్ష్యాలు, సంక్షేమం, అభివృద్ధికి అస్త్రంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర రెవెన్యూ లోటు క్రమంగా తగ్గిస్తూ మెరుగైన ఫలితాలు సాధించడం చూస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం మూలధన వ్యయం కేటాయింపులు గణనీయంగా పెంచిందన్నారు. మూలధనం వ్యయం పెంచడం ద్వారా మెరుగైన భవిష్యత్తును అంచనా వేయవచ్చని చెప్పారు. ప్రభుత్వం రైతుల వద్ద ధాన్యం కొనదు అనే భావన గత పాలకులపై ఉంటే, పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అన్న నమ్మకాన్ని రైతుల్లో తీసుకు వచ్చామని పేర్కొన్నారు.

## 'ఏపీలోనిరంకుశ పాలన సాగుతోంది'

తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని తెరపైకి తెచ్చారు. ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు రెడ్ బుక్ పాలన అమలవుతోంది. తిరుపతి లడ్డూలో ఎలాంటి జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ చెప్పింది. టీడీపీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించాలని కోరినందుకు అంబటి రాంబాబుపై దాడి చేశారు. చంద్రబాబు తమ వారికి ప్రభుత్వ భూములను అన్యాయంగా తక్కువ ధరకు కట్టబెడుతున్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు' విమర్శించారు. ఏపీ బడ్జెట్ అంతా అంకెల గారడీ.. అప్పుల కుప్పలా ఉందని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. నమ్మి ఓట్లేసిన ప్రజల్ని నమ్మించి మోసం చేసిన బడ్జెట్ ఇది అంటూ దుయ్యబట్టారు. నిరుద్యోగులను, మహిళల్ని, రైతుల్ని మోసం చేసిన బడ్జెట్. ఇది డబల్ ఇంజన్ సర్కార్ కాదు.. డబుల్ చీటింగ్ సర్కార్.. ఇచ్చిన ఒక్క హామీకి కూడా సరైన నిధులు కేటాయించకుండా.. వచ్చే ఏడాదికి మరో లక్ష కోట్ల అప్పుకు రెడీ అయిపోతున్నారు. కేవలం 20 నెలల్లో లక్షల కోట్లు అప్పులు చేశారు. సంపద సృష్టి అసలే లేదు అంటూ అసెంబ్లీ ప్రాంగణంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల టైంలో ఊరూరా బాండ్‌లు పంచారు. వాటికీ ఈ బడ్జెట్‌కు సంబంధం ఉందా?. మోదీ, పవన్‌ను పక్కన పెట్టుకొని 164 సీట్లు తెచ్చుకొని ఒక్క హామీ కూడా సరిగా నెరవేర్చలేదు. తల్లికి వందనంలో కోతలు పెట్టారు. ఈ బడ్జెట్‌లో కూడా అదే తీరు. ఆడబిడ్డ నిధి కింద 1500 ఇస్తామని నమ్మించి.. దానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి ఇపుడు బడ్జెట్‌లో ఆ ఊసే లేదు. 50 ఏళ్లు దాటితే పింఛన్ ఇస్తామన్నారు.. దాని ఊసు లేదు. రెండు సెంట్ల స్థలం ఇస్తామన్నారు..దానికి ఒక్క రూపాయి కేటాయించలేదు. మహిళలకు సున్నా వడ్డీ రుణాలు ఇస్తామన్నారు.. ఈ మూడు బడ్జెట్‌లలో కేటాయింపులు లేవు.

## పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే ధర్మపురి చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక

ధర్మపురి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక జరిగినట్టు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.ధర్మపురి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం సోమవారం నిర్వహించిన బలపరీక్ష కు మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ధర్మపురి ప్రజలు తనపై విశ్వాసంతో 15 వార్డుల్లో 15 మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించటం చాలా సంతోషంగా ఉందన్నారు. 2009 నుంచి గెలిచిన ఓడిన నియోజక వర్గంలోనే ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో భాగస్వామ్యం అయ్యానని తెలిపారు. మున్సిపాలిటీలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చేంత వరకు విజయోత్సవాలు నిర్వహించుకోమని స్పష్టం చేశారు. ధర్మపురి మున్సిపల్ చైర్మన్ పదవి కోసం ఇద్దరు అభ్యర్థులు పోటీ పడ్డారని, ఇందులో సంఘనభట్ల సంతోషిదినేష్, వేముల నాగలక్ష్మి రాజేష్ లు పోటీ పడగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజ నిర్ణయంతో వేముల నాగలక్ష్మి నీ ధర్మపురి మున్సిపల్ చైర్మన్ గా ఇందారపు రామన్నను వైస్ చైర్మన్ గా ఎంపిక చేసినట్లు మంత్రి వివరించారు.

## పేదరిక నిర్మూలనకు రూ.1,876 కోట్లు

గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.1,876 కోట్లు కేటాయించిందని ఆ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది రూ.143 కోట్లు అధికం అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల సాధికారత, గ్రామీణ జీవనోపాదుల పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ధృడ సంకల్పాన్ని ఇది ప్రతిబింబిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు ప్రకటించిన కుటుంబానికో పారిశ్రామికవేత్త మహత్తర లక్ష్య సాధనలో భాగంగా సుమారు ఐదు లక్షల మంది మహిళలను ఔత్సాహికులుగా తీర్చిదిద్దడం, రైతు ఉత్పత్తి సంస్థలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

## అప్పుడు ఐటీ విజన్.. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం

కూడా ఈ భేటీలో పాల్గొని, రాష్ట్ర ప్రాధాన్యతా రంగాలపై బిల్ గేట్స్‌కు వివరించారు.ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసి ఐటీ రంగానికి సంబంధించిన తన విజన్‌ను పంచుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. "1997లో నేను తొలిసారి మిస్టర్ బిల్ గేట్స్‌ను కలిశాను. అప్పుడు ఆయనకు నా ఐటీ విజన్‌ను వివరించాను. ఆ రోజు ఒక టెక్నాలజీ ఎకోసిస్టమ్‌ను నిర్మించడంపై మా మధ్య మొదలైన సంభాషణ, ఇప్పుడు ఒక విస్తృత లక్ష్యంగా రూపాంతరం చెందింది. వినూత్న ఆవిష్కరణలను ఉపయోగించి పాలనలో మార్పులు తీసుకురావడం, ప్రజల జీవితాలను పెద్ద ఎత్తున మెరుగుపరచడమే ఆ లక్ష్యం.ఈ రోజు అమరావతి సచివాలయంలో ఆయనతో మరోసారి భేటీ అయ్యాను. ఈ సందర్భంగా, నా స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను ఆయన ముందు ఉంచాను. ఈ సమావేశంలో మా మంత్రులు, కార్యదర్శులు కూడా పాలుపంచుకుని ఆయనతో సంభాషించారు.మా ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించాం. రాష్ట్ర ప్రజలకు సాధికారత కల్పించి, వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏయే మార్గాల్లో పనిచేయవచ్చో అన్వేషించాం. ఆనాటి మా సంభాషణ నేటి మా విస్తృత లక్ష్యాలకు పునాది వేయడం సంతోషంగా ఉంది" అని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఏపీ పర్యటనలో ఉన్న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్.. సచివాలయంలో ఆర్టీజీఎస్ ను సందర్శించారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని పరిశీలించారు.అక్కడి నుంచి పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరును పరిశీలించారు. డిస్ ప్లే వాల్స్ పై ఏర్పాటు చేసిన ప్రజెంటేషన్లను పరిశీలించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్ సంజీవని, రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. సంజీవనితో ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెరుగుతాయని సీఎం చంద్రబాబు బిల్ గేట్స్ కు వివరించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానించామని, అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ సమాచారాన్ని సేకరిస్తున్నామని సీఎం వివరించారు. అలాగే కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను అంచనా వేస్తున్నామని తెలిపారు.కాగా.. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్ గేట్స్ అడగ్గా.. అందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ వాడుతున్నామని, దాని ద్వారానే ల్యాండ్ రికార్డుల్ని భద్రపరుస్తున్నామని అధికారులు వివరించారు. క్యూఆర్ కోడ్ విధానంతో పారదర్శక చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. డేటాలేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్రపాలనలో పౌర సేవలను మరింత సులభతరం చేయడం బాగుందని బిల్ గేట్స్ ప్రశంసించారు. ప్రభుత్వ పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న తీరును పరిశీలించారు. అలాగే పన్ను వసూళ్ల ప్రక్రియ అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టు అమలు గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. బీపీ, షుగర్ టెస్టుల వివరాలను ఎలా నమోదు చేస్తారో అధికారులు ఆయనకు వివరించారు. రాష్ట్రంలో డయాగ్నోస్టిక్ సేవలు తక్కువ ఖర్చుకే అందితే పేదలకు వెసులుబాటు ఉంటుందని బిల్ గేట్స్ సూచించారు. ఇక రాజధాని అమరావతి నిర్మాణ తీరును సీఎం చంద్రబాబు బిల్ గేట్స్ కు వివరించగా.. గ్రేట్ వర్క్ అంటూ అభినందించారు.ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ సోమవారం వెలగపూడి సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కేంద్రాన్ని సందర్శించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి పర్యటించిన ఆయన, పాలనలో సాంకేతికతను ఏపీ ప్రభుత్వం వినియోగిస్తున్న తీరును దగ్గరుండి పరిశీలించారు. ఆర్టీజీఎస్ ద్వారా పౌర సేవలను వేగవంతం చేస్తున్న విధానాన్ని సీఎం చంద్రబాబు బిల్‌గేట్స్‌కు వివరించారు. ముఖ్యంగా డేటా లేక్, అవేర్ 2.0, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వినూత్న ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు చేరువవుతున్న తీరును చూసి గేట్స్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల అనుసంధానం, ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియపై ఆయన ఆరా తీశారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డుల నిర్వహణ, ఏఐ ద్వారా అందిస్తున్న వైద్య సలహాలను అధికారులు వివరించగా.. "నైస్.. గ్రేట్ వర్క్" అంటూ ఆయన కొనియాడారు. బిపి, షుగర్ వంటి పరీక్షల డేటా నమోదు ప్రక్రియపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ల్యాండ్ రికార్డుల భద్రత: భూ రికార్డుల భద్రతకు బ్లాక్ చైన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ విధానాన్ని వాడుతున్నామని సీఎం వివరించారు.

## యువశక్తి అనే ఇంధనం మీదే పార్టీ నడుస్తోంది

సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారు' అని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పార్టీ తొలి సభ్యత్వం తీసుకున్న ఆయన కార్యకర్తల బీమా కోసం రూ.2 కోట్ల విరాళం చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి మనోహర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ జనసేన ఐదో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి మొదలవుతుందని, పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం ఒకవారం ముందు నుంచే ప్రారంభమవుతుందని పవన్ తెలిపారు. 'ఏ వ్యవస్థ అయినా మనుగడ సాధించాలంటే నిబద్ధత, నిజాయతీ కలిగిన నాయకత్వం చాలా అవసరం. జనసేన పార్టీకి వందలు, వేల మంది అవసరం లేదు. లక్షల మెదళ్లను కదిలించే వాళ్లు కావాలి. అలాంటివాళ్లు పదిమంది ఉన్నా ఈ సమాజంలో మార్పు తీసుకురావచ్చు. జనసేన పార్టీ భావజాలం చాలా బలమైనది. 21వ శతాబ్దానికి ఇది రైట్ ఐడియాలజీ. ఈరోజు మనల్ని తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రకు ఆహ్వానించడానికి కారణం మన భావజాలమే. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాపాడేవారికి సముచిత స్థానం కల్పించాలి. ఇందులో కులం, మతం, ప్రాంతాలను పక్కనపెట్టాలి. పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసేందుకు ముందుకొచ్చి పార్టీ సభ్యత్వం తీసుకునే వారిని ఉద్యమిగా పిలుస్తాం. జనసైనికుడికి, పార్టీ నాయకులకు మధ్య సమన్వయకర్తగా, పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, కొత్త రక్తాన్ని తీసుకొచ్చి, సభ్యత్వ నమోదు చేయించే వారిని సాధక్‌గా, జనసేన చేస్తున్న ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమ వంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధో సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని ప్రదాతగా వ్యవహరిస్తాం' అని పవన్ పేర్కొన్నారు. ఇకనుంచి పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని ఉద్యమి మెంబర్ షిప్‌గా ప్రకటిస్తున్నామని తెలిపారు.'మొన్న జరిగిన తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో నేను వెళ్లి ప్రచారం చేయకపోయినా, ఎన్నికల్లో పార్టీ నిలబడాలి, మన గళం తెలంగాణలో వినిపించాలనే ఆకాంక్షతో పోటీ చేసిన రెండు స్థానాల్లో గెలుపొందారు. అది చిన్న గెలుపే కావచ్చు.. కానీ అది మార్పునకు బలమైన సంకేతం. జనసేన పార్టీ ఒక రాష్ట్రానికో, ఒక ప్రాంతానికో పరిమితం కాదు. పార్టీకి ఆయువు పట్టు యవత. వాళ్ల శక్తి అనే ఇంధనం మీదే పార్టీ నడుస్తోంది. బాధ్యతయుతమైన యువతను నాయకత్వం వైపు తీసుకెళ్లమే లక్ష్యం" అని పవన్ తెలిపారు. ఈ సందర్భంగా గత ఏడాది అత్యధిక సభ్యత్వాలు చేసిన వారి సమక్షంలో ఆదివారం ఉదయం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారితో పవన్ కాసేపు సరదాగా గడిపారు. ఆప్యాయంగా పేరుపేరునా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి స్వయంగా అల్పాహారం వడ్డించారు. కార్యక్రమంలో జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్, పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కల్యాణం శివశ్రీనివాస్ పాల్గొన్నారు.తెలంగాణ భవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఛైర్‌ప ర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే సీపీఐకి మద్దతిస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ భాగస్వాములేనని, సంస్థకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సీపీఐకి అనుబంధంగా ఉన్న ఏఐటీయూసీ కూడా కాంగ్రెస్‌తో పొత్తును ఎలా అంగీకరించిందో అర్థం కావడం లేదని, దీని వెనుక ఎలాంటి ఒత్తిళ్లు ఉన్నాయో తెలియదన్నారు. ఎవరు కలిసినా, కలవకపోయినా సింగరేణి కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఆయన తేల్చిచెప్పారు.

## బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోంది

గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను సహచర మంత్రులతో కలిసి సాదరంగా స్వాగతించడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు.గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, సాంకేతిక ఆధారిత పరిపాలన రంగాల్లో భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసే అంశాలపై సచివాలయంలో చర్చిస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ప్రజలకు పటిష్టమైన, అత్యంత ప్రభావం కలిగించే పరిష్కారాలను అందించేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో సన్నిహితంగా పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ ఎదురు చూస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. గన్నవరం ఎయిర్‌పోర్టులో సహచర మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్‌లతో కలిసి బిల్ గేట్స్‌ను మంత్రి లోకేశ్ స్వాగతించారు.కర్నూలుకు చెందిన కోవా బన్ వ్యాపారి వలీకి మంత్రి లోకేశ్ మద్దతుగా నిలిచారు. త్వరలోనే ఆయనను కలిసి, కోవా బన్ రుచి చూస్తానని 'ఎక్స్' వేదికగా తెలియజేశారు. 'డియర్ వలీ... మీరు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి రావడం బాధ కలిగించింది. సామరస్యం, పరస్పర గౌరవం, సోదరభావం కోసం ఎల్లప్పుడూ నిలబడే మన తెలుగు సమాజంలో ఇటువంటి విభజన, మతపరమైన ప్రవర్తనకు చోటు లేదు. నేను త్వరలోనే మిమ్మల్ని కలుస్తాను. మీరు తయారు చేసే కోవా బన్‌ను రుచి చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. మేం మీకు అండగా నిలబడతాం' అని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. కర్నూలు చెందిన చిరు వ్యాపారి వలీ.. ఇటీవల మేడారం జాతరలో కోవా బన్‌లు అమ్ముతుండగా.. ఓ యూట్యూబ్ చానల్ నిర్వాహకుడు అతని వద్దకు వెళ్లి కోవా బన్ నాణ్యతపై ప్రశ్నించాడు. ఏదో కల్తీ చేసి ఉంటావంటూ అనుమానాలు వ్యక్తం చేశాడు. ఆధార్ కార్డు చూపించాలని, పేరు చెప్పాలని ఒత్తిడి చేస్తూ.. ఆ చిరు వ్యాపారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడాడు. అయితే.. తాను అమ్మే బన్ నాణ్యమైనదేనని నిరూపించుకోవడానికి.. ఆ చిరు వ్యాపారి నిస్సహాయ స్థితిలోనే దాన్ని తిని చూపించాల్సి వచ్చింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కోవా బన్ వ్యాపారికి రాజకీయ పార్టీల నుంచి కూడా మద్దతు లభిస్తోంది.చేసిన ద్రోహమని ఆరోపిస్తూ, ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రధాని నరేంద్ర మోదీకి ఐదు సూటి ప్రశ్నలు సంధించారు. ఈ వివాదాస్పద ఒప్పందంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ వాణిజ్య ఒప్పందం వల్ల జన్యుపరంగా మార్పు చేసిన (జీఎం) పంటలు, సోయా రైతులపై పడే ప్రతికూల ప్రభావాల గురించి రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రైతులకు అందుబాటులో ఉన్న రక్షణ కవచాలను కేంద్ర ప్రభుత్వం తొలగిస్తోందని ఆరోపించారు. ఈ ఒప్పందం కేవలం నేటి సమస్య కాదని, భవిష్యత్తులో భారత వ్యవసాయ వ్యవస్థపై మరో దేశానికి దీర్ఘకాలికంగా పట్టును అప్పగించడమేనని ఆయన విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ, ప్రధాని మోదీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ ఈ ఐదు ప్రశ్నలను లేవనెత్తారు.అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేరుతో రైతులకు మోదీ సర్కారు తీవ్ర ద్రోహం తలపెడుతోందని ఆదివారం ఆరోపించారు. అదే జరిగితే మన పాల ఉత్పత్తులు పూర్తిగా అమెరికా వ్యవసాయ రంగంపై ఆధారపడవా? జీఎం సోయా నూనె దిగుమతులకు అనుమతిస్తే ఆ ప్రభావం మన సోయా రైతులపై పడదా? సోయా ఉత్పత్తుల ధరలు మరింతగా తగ్గితే వారు తట్టుకోగలరా? ఒప్పందంలో అదనపు ఉత్పత్తులనే ప్రస్తావన ఉంది.

## లడ్డుపై విషప్రచారం చేసింది మీరే... దాడులు చేసేది మీరే.

జరుగుతున్న దాడుకు ఇందుకు ఉదాహరణ అని ధ్వజమెత్తారు. 'అంబటి రాంబాబు ఇల్లు, ఆఫీసుపై దాడి ఆటవికం, అరాచకం. లడ్డుపై కూటమి ప్రభుత్వం చేస్తున్న విష ప్రచారాన్ని అంబటి ప్రశ్నించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని అంబటి పూజలు చేశారు. అంబటి కారుపై కర్రలు, రాళ్లతో దాడికి దిగారు. గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వందనాదేవి మహిళ మాట్లాడకూడని మాటలు అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదు.పక్కా పథకం ప్రకారం కర్రలు,రాడ్లతో దాడిచేశారు.లడ్డుపై విషప్రచారం చేసింది మీరే... దాడులు చేసేది మీరే. చేసినవన్నీ చేసి ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారు. జోగి రమేష్ ఇంటిపై ప్రణాళికాబద్ధంగా దాడి చేశారు.. మీ పరిపాలన ఎలా ఉందో ఒకసారి సరిచూసుకోండి. ఇది రాచరిక రాజ్యం కాదు. ప్రతిపక్షంగా మేం ప్రశ్నిస్తాం. జగన్ హయాంలో అప్పులపై మీరు అబద్ధాలు చెప్పలేదా?, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై దుష్ప్రచారం చెయ్యలేదా?, మంచి పరిపాలన అందించాలే తప్ప ప్రతిపక్షం లేకుండా చెయ్యాలని చూస్తే కుదరదు. దివిసీమ ఉప్పెన తరహాలో ప్రజల ఉప్పెనలో మీరు కొట్టుకుపోతారు. రాంబాబు పరిధి దాటి మాట్లాడరు. రాంబాబు అసెంబ్లీలో చంద్రబాబు భార్య గురించి మాట్లాడలేదు. లడ్డుప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు మాట్లాడలేదా?, రైతులు,విద్యార్థులు, ఆరోగ్య శ్రీ, పేదలకు మూడు సెంట్ల స్థలాలు ఇవ్వడం గురించి ఆలోచించండి. మీరే మీ ఎమ్మెల్యేలు అరాచకాలు, దోపిడీలకు పాల్పడుతున్నారని చెబుతున్నారు. బిల్ గేట్స్ ను తీసుకొచ్చి షో చెయ్యాలని చూస్తున్నారు. అంబటి రాంబాబును పోలీస్ స్టేషన్‌లో శారీరకంగా హింసించారు. దాడికి పాల్పడిన వారిని వదిలేసి... దాడికి గురైనవారిని జైలులో పెట్టారు. ఇలాంటి పాలన ఎప్పుడూ చూడలేదు. ఇలాగే చేస్తే అన్ని కులాలు ఏకమవుతాయి' అని హెచ్చరించారు.పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని అన్నారు. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందని చెప్పారు.సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమని ప్రధాని అన్నారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమ్మిట్ మన దేశంలో జరుగుతుండటం గర్వకారణమని చెప్పారు. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం)' అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల పురోగతి కోసం కృత్రిమ మేథస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందని అన్నారు.ఈ ఏఐ సమ్మిట్‌వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందని ప్రధాని చెప్పారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన లాంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఇవాళ్టి నుంచి 20వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయని చెప్పారు.మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతమవుతున్న అంకుర సంస్థల పర్యావరణ వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశమని ప్రధాని మోదీ వెల్లడించారు.భారత్ వేగవంతమైన అభివృద్ధికి ఏఐ సమ్మిట్ నిదర్శనమని, ప్రపంచ అభివృద్ధిలో సహకారాన్ని అందించేందుకు భారత్ ముందడుగు వేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం నుంచి శుక్రవారం (ఫిబ్రవరి 20) వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026 జరగనుంది. ఈ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సమ్మిట్‌కు హాజరుకావాల్సిందిగా ప్రపంచ నాయకులను, ప్రతినిధులను, పరిశ్రమల నాయకులను స్వాగతించారు .

## రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు

సవాల్ విసిరారు. చర్చా వేదికను ఆయనే నిర్ణయించుకోవచ్చన్నారు. మన రైతులు, డెయిరీ ఉత్ప త్తులకు కేంద్రం పూర్తి రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. "వాణిజ్య ఒప్పందాలు మన రైతులకు హాని చేస్తాయన్న కాంగ్రెస్ ఆరోపణలు హాస్యాస్పదం. ప్రజలను తప్పుదోవపట్టించడంలో ఆ పార్టీ నేతలు సిద్ధహస్తులు. నిజానికి యూపీఏ హయాంలో కుదుర్చుకున్న పలు ఒప్పందాలు మన వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. వాటిలోని ప్రమాదకరమైన అంశాలను మోదీ ప్రభుత్వం రాగానే తొలగించింది" అని అమిత్ షా చెప్పారు.అమెరికా, యూరోపియన్ యూనియన్‌లతో భారత్ ఇటీవల కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. రైతుల విషయంలో కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఒప్పందంలోనూ వ్యవసాయం, పాడి, మత్స్య రంగాల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గాంధీనగర్‌లో దేశంలోనే తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటులో నిలబడి రాహుల్ గాంధీ రైతుల ప్రయోజనాలను కాపాడతామని మాట్లాడటం నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడంలో కాంగ్రెస్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, ఇప్పుడు వాణిజ్య ఒప్పందాల గురించి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ప్రతి చర్చలోనూ రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి హాని కలగకుండా సంపూర్ణ భద్రత కల్పించారని హామీ ఇచ్చారు.గత యూపీఏ ప్రభుత్వంతో పోలుస్తూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేసిన మేలును అమిత్ షా వివరించారు. మన్మోహన్ సింగ్ హయాంలో కేవలం రూ. 26,000 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, ప్రధాని మోదీ నాయకత్వంలో రూ. 1,29,000 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. గత దశాబ్ద కాలంలో కనీస మద్దతు ధరకు ఆహార ధాన్యాల సేకరణ పదిహేను రెట్లు పెరిగిందని తెలిపారు. "70 ఏళ్లుగా కాంగ్రెస్ రుణమాఫీ గురించి మాట్లాడిందే తప్ప చేసిందేమీ లేదు. కానీ మా ప్రభుత్వం, రైతులు అప్పులపాలు కాకుండా ఉండేందుకు ఏటా రూ. 6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది" అని ఆయన అన్నారు.స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ పాడి రంగం దెబ్బతింటుందన్న విమర్శలను కూడా ఆయన తిప్పికొట్టారు. ప్రభుత్వం పాడి ఉత్పత్తి రంగాన్ని బలహీనపరచలేదని, మరింత బలోపేతం చేసిందని స్పష్టం చేశారు. అన్ని ఒప్పందాలలోనూ పాడి రంగానికి పూర్తి రక్షణ కల్పించామని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు కూడా ఈ చర్చకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత నెలలో భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముగియడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరడం వంటి పరిణామాల నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.దుర్వినియోగం చేసి బీజేపీకి మేయర్ పదవి రాకుండా అడ్డుకుందని మండిపడ్డారు. బీజేపీ బలపడుతున్నందుకే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు.ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని పేర్కొన్నారు. తాను ప్రధాని నరేంద్ర మోదీకి మాటిచ్చానని, కరీంనగర్‌లో బీజేపీని గెలిపించి తన హామీని నిలబెట్టుకున్నానని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఎప్పటికీ బీజేపీతోనే ఉంటారని, భవిష్యత్తులో కూడా పార్టీ విజయాలను కొనసాగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు.కాగా, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ దక్కించుకుంది. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో ఆ పార్టీ నేత కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కూడా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు అనే వ్యక్తి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు. మేయర్ పదవిని సాధించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజా తీర్పుకు వ్యతిరేకంగా కుట్రలు, కుతంత్రాలు చేస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను రోడ్లపై తిరగనీయబోమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 182 కేజీల గంజాయి పట్టివేత

అశోక్ లేలాండ్ వాహనం రెండు సెల్ ఫోన్లు స్వాధీనం

కొయ్యూరు సిఐ శ్రీనివాసరావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న 152 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుందామని కొయ్యూరు సీఐ బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ కు ముందస్తుగా అందిన సమాచారం మేరకు కీడుపాలెం జంక్షన్ లో వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుండగా అశోక్ లేలాండ్ వాహనంతో తప్పించుకుంటున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీలు నిర్వహించగా వారి వద్ద నుండి 182 కేజీలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని శ్రీనివాసరావు తెలిపారు. నిందితులు వంతల ప్రసాదు తమిళనాడుకు చెందిన శంకరును అదుపులోకి తీసుకొని నిందితులపై గండిపీఎస్లు చట్టం బిఎన్ఎస్ చట్టం ప్రకారం కేజీ నమోదు చేయడం జరిగిందన్నారు రవాణాకు ఇతర ప్రధాన నిందితులను గుర్తించి పట్టుకునే చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు. గంజాయిని అక్రమంగా రవాణా విక్రయాలపై ప్రజలు సమాచారాన్ని ఇచ్చినట్లయితే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలకు ప్రమాదాలకు అనారోగ్యానికి గురైన బాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు కొనియాడారు సోమవారం నర్సీపట్నంలోని తమ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ కేవలం ఈ ఒక్క రోజే నియోజవర్గానికి చెందిన నర్సీపట్నం మున్సిపాలిటీకి నాలుగు రూరల్ 2 నాతవరం మండలం 5 మాకవరపాలెం మండలం 2 మొత్తం 13 మంది లబ్ధిదారులకు 17 లక్షల 36 వేల రూపాయలు విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు ఆకస్మిక ప్రమాదాలు జరిగినప్పుడు లేదా అనారోగ్య కారణాలు వల్ల భారీ ఖర్చుతో కూడిన ఆపరేషన్లు చేయించుకోవలసి వచ్చినప్పుడు పేద కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించాలని మానవీయ కోణంలో ప్రభుత్వం ఈ సాయాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జడ్పిటిసి సుక ల రమణమ్మ పార్టీ ప్రెసిడెంట్ అప్పలనాయుడు ఆర్వైపాత్రుడు తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ నాతవరం మండలం మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు తెలుగుదేశం పార్టీ మాజీ యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లావ పైల గోవిందు రాజ్ కుమార్ శ్రీకాంత్ రూరల్ సీనియర్ నాయకులు శ్రీరంగస్వామి సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్తిపాటి




**చిలకలూరిపేట ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని, గోల్కొండ గార్డెన్స్ నందు పట్టణానికి చెందిన వి.వి. ఐ.టి.స్కూల్స్ వారి ఆధ్వర్యంలో స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల నృత్యాలను తిలకించి, వారికి బహుమతులను అందచేసిన మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముందుగా మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ను స్కూల్ చైర్మన్ దండా పవన్ మరియు సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ పిల్లల భవిష్యతుకు బాటలు వేసేలా స్కూల్ యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయాలు బాగున్నాయని, ఎన్నో కాంపిటేటివ్ పరీక్షల్లో పాల్గొనేవి ధంగా విద్యార్థుల్ని తీర్చిదిద్దుతున్న స్కూల్ యాజమాన్యాన్ని పుల్లారావు అభినందించారు...

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ


గునుపూడి హెల్త్ సూపర్వైజర్ శ్యాం కుమార్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జాతీయ నులిపురుగుల దినోత్సవ పోస్టర్లను గునుపూడి పిహెచ్సి హెల్త్ సూపర్వైజర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపీడీవో కుర్మారావు మండల పరిషత్ ఏవో పార్థసారథి పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో కూర్మా రావు మాట్లాడుతూ నులిపురుగులు ప్రమాదకరమని వీటి వల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని నిలుపురుగుల నియంత్రణ చాలా కీలకమని ఒకటి నుండి 19 సంవత్సరాల వయసుగల పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని చెప్పారు ఈనెల 17న జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవ సందర్భంగా తెలియజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తిరిగి వెళ్ళే క్రమంలో పడిపోయిన మద్దిరాల విద్యుత్ ప్రభ..!





**చిలకలూరిపేట ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** కోటప్పకొండ తిరునాళ్లలో అపశ్రుతి చోటుచేసుకుంది. మహాశివరాత్రి సందర్భంగా కొండకు తరలివెళ్లిన చిలకలూరిపేట రూరల్ మండలం మద్దిరాల గ్రామానికి చెందిన విద్యుత్ ప్రభను తిరిగి తీసుకెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తూ పడిపోవడంతో ప్రభఒరిగిపోయి ఒక పక్కకు చక్రాలతో సహా లేచి పడిపోయింది.

**వివరాలు ఇలా ఉన్నాయి:** రాత్రి జాతర పూర్తయిన తర్వాత సోమవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల లోపు ప్రభలను ఈటి వద్దనున్న విద్యుత్ గ్రిడ్ దాటించాల్సి ఉంటుంది.అయితే నిర్వాహకులు రాత్రి నిద్ర లేకుండా అలిసిపోవడం.. తిరిగి వెళ్లే క్రమంలో తాళ్లు సక్రమంగా పట్టుకోకపోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇనుప కడ్డీలతో చేసిన ప్రభ కావడంతో తిరిగి లేపి తీసుకెళ్లాలన్నా ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నిర్వాహకుల ప్రభను బండి నుంచి విడదీసి గ్రామానికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు ఈఘటనలో ప్రభ పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ, ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఈతరంలో ఆటల పోటీలు ప్రారంభం





**చిలకలూరిపేట ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండలంలోని సాతులూరు గ్రామంలో ఉన్న ఈతరం హైస్కూల్ 30వ వార్షికోత్సవం ఫిబ్రవరి 21వ తేదీన జరగనుండగా అందుకు సంబంధించిన ఆటల పోటీలను నేడు నరసరావుపేట భావన విద్యాసంస్థల డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, ఈవిఎం ఇంజినీరింగ్ కళాశాల పూర్వపు ఛైర్మన్ ఈదర హరిబాబులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. క్రీడలు మానసిక వికాసానికి, శరీర దారుఢ్య నిర్మాణానికి దోహదపడతాయని వారు విద్యార్థులకు వివరించారు. విద్యతో పాటుగా క్రీడలకు కూడా సమ ప్రాధాన్యం ఇవ్వాలని వారికి సూచించారు. ఆటల పోటీలలో 50 కి పైగా విద్యార్థి బృందాలు పాల్గొనడం యాజమాన్యం చిత్తశుద్ధికి నిదర్శనమని వారు కొనియాడారు. మొత్తం 10 రకాల క్రీడలను పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్నామని పాఠశాల డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని విషయాల్లో శిక్షణ ఇస్తున్నట్లు మరో డైరెక్టర్ పాటిబండ్ల శివ రామ కృష్ణ ప్రసాద్ (బాబు మాష్టారు) వివరించారు. ఆటల పోటీలను ప్రారంభించిన అనంతరం పాఠశాల యాజమాన్యం నరసరావుపేట భావన విద్యాసంస్థల డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, ఈవిఎం ఇంజినీరింగ్ కళాశాల పూర్వపు ఛైర్మన్ ఈదర హరిబాబులను దుశ్శాలువాతో సత్కరించారు.

**అధ్యాపకేతర సిబ్బందికి ప్రోత్సాహకాల అందజేత**

గడచిన 30 వసంతాలుగా తమతో మమేకమై పాఠశాల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించిన అధ్యాపకేతర సిబ్బందిని పాఠశాల యాజమాన్యం అభినందించింది. వారికి ప్రోత్సాహకాలు అందించి, కృతజ్ఞతలు తెలిపింది. ఇక ముందు కూడా ఇలాగే పనిచేసి విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని వారినీ కోరారు. ఇందుకు వారంతా భావోద్వేగానికి గురై యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివ రామ కృష్ణ ప్రసాద్ (బాబు మాష్టారు), సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాకు బడ్జెట్లో సవరణ చేసి నిధులు కేటాయించాలి. సిపిఎం




**పత్తికొండ ఫిబ్రవరి 16 అఖండ భూమి న్యూస్:** రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లాకు నిధులు కేటాయించడంపై కూటమి ప్ర భుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కర్నూలు జిల్లా వెనుకబడిన జిల్లా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన జి ల్లాకు మాత్రం తీవ్రంగా అన్యాయం జరి గిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు సో మవారం స్థానిక ఈశ్వర్ రెడ్డి భవన్ నుం చి నాలుగు స్తంభాల వరకు ర్యాలీగా వె ళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ నా యకులు దస్తగిరి అధ్యక్షత వహించగా సీనియర్ నాయకుడు రంగారెడ్డి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుక పడ్డ జిల్లా కర్నూలుకు సాగు త్రాగునీటి ప్రాజెక్టు నిర్మించడానికి హంద్రీ నీవా పూర్తిగా చేయాలని అదేవి ధంగా ఆర్డీఎస్ కుడి కాలువ వేదవతి రి జర్వాయర్ల నిర్మాణానికి ఒక రూపాయి కూడా బడ్జెట్లో కేటాయించలేదని కేవలం తూతూ మంత్రంగా బడ్జెట్లో నిధులు కే టాయించి చేతులు దులుపుతుందని ఆ దోని మెడికల్ కాలేజీ కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్ కు నిధులు కేటాయించ లేద న్నారు విమర్శించారు సిఐటియు మం డల కార్యదర్శి ఎం.రవిచంద్ర,మాట్లాడు తూ కర్నూలు జిల్లాలో వేలాదిమంది కా ర్మికులు ఉన్నారని వారిని ఆదుకోవాల్సి నటువంటి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చే సిందని వెంటనే బడ్జెట్లో నిధులు కేటా యించి కార్మిక వర్గాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపి ఎం పార్టీ నాయకులు హమాలి రామాం జనేయులు గోపాల్ ఆటో వర్కర్స్ నా యకులు బిటి సుక్కప్ప శీను చందోలి కాశి హమాలి నాయకులు చంద్ర మాణి క్యం ఈశ్వరయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుజులు, రసీదు ప్రజానాట్యమండలి నాయకులు కాశి అలిపిర పాల్గొన్నారు

# ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం

ఈ వారం దాత స్వర్గీయ రామకుర్తి అప్పారావు లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడు రామకుర్తి నరసింహ ఆర్థిక సహాయంతో







**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ రామకుర్తి అప్పారావు లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామ్స్ కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహ ఆర్థిక సహాయంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ధాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం మాకు అవకాశం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని ప్రతి వారం దాతల ఆర్థిక సహాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తొందరలోనే గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ వద్ద ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు మండల టిడిపి అధ్యక్షులుజీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, దాపర్తిసీతారామయ్య, రాయి సాయి,మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి చిన్న శ్రీను, కాటేపల్లి భద్రం, మల్లేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు తెలగ రెడ్డి భద్రం, మల్లేపల్లి మాజీ సొసైటీ చైర్మన్ గ్రంధి నాగబాబు, కాపుగంటి బాబులు, గండేపల్లి మండల జనసేన కార్యదర్శి వెలిది చిన్నోడు, రామకుర్తి సత్యనారాయణ, బిట్ర జీవరత్నం, ఇంటి సత్యనారాయణ, పోతుల శివరామకృష్ణ, పీలమహేష్, కోడూరి రమేష్, వాన శెట్టి శ్రీను, చంద్రమౌళి వెంకట శాస్త్రి,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ వైసీపీ నాయకుడు అడక చిన్న సాంబయ్య మృతి



**మాచవరం ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు గతంలో ఎంపీటీసీగా పనిచేసిన అడక చిన్న సాంబయ్య అనారోగ్య కారణాలతో సోమవారం మృతి చెందాడు. అడక చిన సాంబయ్య భౌతిక గాయానికి పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా కోటయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మాచవరం మండలం వైసీపీ నాయకులు జెడ్పిటిసి శివ యాదవ్ మండల వైసీపీ కన్వీనర్ మధు ప్రసాద్ మాజీ సొసైటీ అధ్యక్షులు అంబటి కోటయ్య దారం లచ్చిరెడ్డి షేక్ మాబు వలి ఇంకా పలు గ్రామాల వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నసాంబయ్యకు పూల మాలలు వేసినివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో శానిటైజేషన్ పనులను పరిశీలించిన ఎంపీడీవో విష్ణు చిరంజీవి



**మాచవరం ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మొర్జంపాడు లోని బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శానిటైజేషన్ పనులను ఎంపీడీవో విష్ణు చిరంజీవి పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించామన్నారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎంపీడీవో విష్ణు చిరంజీవి ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు ఉచిత మజ్జిగ ను పంపిణీ చేశారు అలాగే పారిశుద్ధ్య కార్మికులచే ఎప్పటికప్పుడు దేవస్థాన ప్రాంగణంలో పరిశుభ్రం చేయించారు అలాగే దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రక్రియలతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి భక్తులకు వాహన సౌకర్య మార్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ ఎంసీఏ లక్ష్మయ్య ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## కూనవరం మొగ తవ్వాలని మత్స్యకారులు మహాధర్నా

అక్రమ చెరువులను ధ్వంసం చేయాలని పిలుపు




**కాట్రేనికోన ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలంలో సముద్ర తీర మత్స్యకార గ్రామాలు ఎక్కువగా ఉంటాయి. వీరిలో ఎక్కువ శాతం పఠ్ర భూమిలో ఉండే చేపలను వేటాడి జీవనం కొనసాగిస్తూ ఉంటారు. గత నాలుగేళ్లుగా కూనవరం స్ట్రెయిట్ కట్ మూసుకుపోయింది. దీంతో సముద్ర జలాలు పఠ్రలోకిరావడం లేదు. దీంతో పఠ్ర ఎండిపోయింది. మత్స్యకారులకు చేపల వేట కు బ్రేక్ పడింది. వీరంతా వలస బాట పట్టారు. దీంతో సోమవారం మూసుకుపోయిన మొగ వద్ద మహాధర్నా నిర్వహించారు. సుమారు 3,000 మంది మత్స్యకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబ పెద్దలతో పాటు మహిళలు, పిల్లలు కూడా ఈ ధర్నాలో పాల్గొన్నారు. మొగ తవ్వాలంటూ నినాదాలు చేశారు. అనంతరం మత్స్యశాఖ కార్పొరేషన్ మాజీచైర్మన్ నాగిడి నాగేశ్వరరావు ఆందోళన కార్లను ఉద్దేశించి మాట్లాడారు. మొగ మూసుకుపోవటం వల్ల చిర్రయానం, గచ్చుకాయలు పోర, పల్లం, నీళ్లరేవు, గెద్దనపల్లి, తదితర గ్రామాలకు చెందిన మత్స్యకారులు చేపల వేట లేక ఆర్థికంగా చితకు పోతున్నారని, సుమారు 2300ఎకరాలు కలిగిన పఠ్ర భూమి ఆక్రమణలకు గురైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పఠ్ర భూములో అక్రమ రొయ్యల చెరువులను గుర్తించి ధ్వంసం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మొగ మూసుకుపోకుండా ప్రభుత్వం శాశ్వత ప్రణాళికరూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాలకు చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు.

## రంప ఎర్రంపాలెం గ్రామంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు





**గోకవరం ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి సందర్భంగా సోమవారం నాడు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ వారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్......గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఉన్న శ్రీ కళ్యాణదుర్గం మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద శివరాత్రి సందర్భంగా సోమవారం నాడు గొప్ప అన్నదానం కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఆలయంలో పండితులు ప్రత్యేక పూజలు చేశారు అలాగా తుమ్మలపల్లి రమేష్ స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన నాయకులు కార్యకర్తలు మండల నాయకులు నవనాసి విష్ణు. గు ల్లింకల నాని సూరపరెడ్డి రామకృష్ణ గంటా తేజ నాగ దత్త నాగేశ్వరరావు మంగారావు నవనాసి చిన్న కాశి జీవి నాయుడు మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అఖండ భూమి

మంగళవారం 17-02-2026

# గొందిగూడెం గ్రామంలో గ్రామ సభ నిర్వహణ




**అశ్వాపురం, ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ సభ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, అధికారులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలు చర్చించబడినవి,అవి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,తాగునీటి సరఫరా మరియు పారిశుధ్యం,గ్రామ మౌలిక వసతుల అభివృద్ధి,ఉపాధి హామీ పథకం పనులు మరియు ఉపాధి అవకాశాలు,విద్య, ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై అవగాహన గ్రామపంచాయతీ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు భారత తపాలా శాఖ అనగా పోస్టల్ కు సంబంధించిన ఇన్సూరెన్స్ పాలసీ విధానాన్ని అనగా పోస్టల్ ఇన్సూరెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించి మరియు దాని ఆవశ్యకతను తెలియజేసినారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గురించి మరియు ఉపాధి హామీ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేస్తూ ఉపాధి హామీ డిమాండ్లను సమర్పించాలని మరియు జాబ్ కార్డు ఉన్నా వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధమైన విషయాలను వివరిస్తూ ఆరోగ్య శాఖకు సంబంధించిన అధికారులను కూడా ఈ గ్రామ సభ కార్యక్రమంలో భాగస్వామ్యం చేశారు.అంగన్వాడి టీచర్లను స్వాగతించి వారిద్వారా వారిచ్చే ఆరోగ్యకరమైన ఆహార ఉపయోగాలను ప్రజలకు తెలియజేయడమైనది.గ్రామ ప్రజలు సమావేశంలో చురుకుగా పాల్గొని తమ సూచనలు మరియు సమస్యలను తెలియజేశారు. సర్పంచ్ గారు ప్రజలు తెలిపిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి గ్రామ అభివృద్ధి పనులను పారదర్శకంగా నిర్వహించనున్నట్లు హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి మరియు సమగ్ర పురోగతికి అందరం ఐక్యంగా పనిచేయాలని సంకల్పంతో గ్రామ సభ ముగిసింది.

# భద్రాచలం ఐటీడీఏకు కూతవేటు దూరంలో ఉన్న అభివృద్ధికి నోచుకోని ఆదివాసీ గిరిజన గ్రామాలు

### మా గోడు తీర్చండి మహాప్రభో అంటూ ఐటిడిఎ పిఓకు వినతి పత్రాలు అందించిన ఆ రెండు గ్రామాల ఆదివాసీ గిరిజనులు...

### కరెంట్,మంచినీటి పైపులైను, ప్రాథమిక పాఠశాల,గ్రావెల్ రోడ్డు,మినీ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి

### పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతంలో ప్రాథమిక చదువులే అందని ద్రాక్షగా మారిన ఆ రెండు గ్రామాల 100 మంది విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి



**బూర్గంపాడు, ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మరియు మోతె పట్టినగర్ పంచాయతీలలో గల శ్రీరాంపురం ఎస్టి కాలనీ మరియు చింతకుంట గ్రామాల ప్రజలు పడుతున్న అవస్తలు వర్ణనాతీతంగా మారాయి.శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ నుంచి చింతకుంట గ్రామానికి గ్రావెల్ రోడ్డు లేక అక్కడి గిరిజనులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సుమారు 650 మీటర్లు ఉన్న ఈ దూరాన్ని గ్రావెల్ రోడ్డువేసి వారి సమస్యను దూరం చేయాలని వేడుకుంటున్న చింతకుంట ఆదివాసి గిరిజనులు.శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ, చింతకుంట ఈ రెండు గిరిజన గ్రామాలలో సుమారు 100 మంది విద్యార్థులు ప్రాథమిక విద్యకు నోచుకోలేని పరిస్థితులో ఉండడంతో చింతిస్తున్న తల్లిదండ్రులు.ఆ రెండు గ్రామాలకు ఓ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి ఆ విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దాలని ఐటిడిఏ పిఓకు వినతిపత్రం అందజేశారు.అసలే అటవీ ప్రాంతం కరెంటు లేక వైద్య సదుపాయం లేక బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్న ఈ గిరిజనుల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది.. కరెంటు లేక, సోలార్ లైట్లు వెలగక, వీధి దీపాలు లేకపోవడంతో సాయంత్రం ఆరు దాటితే ఎక్కడ నుంచి ఏ పామో, విష కీటకమో, వచ్చి కాటేస్తే కనీస వైద్య సదుపాయం కూడా లేని పరిస్థితి.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు వైద్య సదుపాయం అందక రోడ్డు సదుపాయం లేక డోలీల ద్వారా తీసుకొచ్చే సమయంలో ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు కూడా ఎన్నో ఉన్నాయి.ఇటీవల కాలంలో పీఎం పథకం కింద ఎంపీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్ రావు మరియు డి ఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ రెండు గ్రామాలకు కరెంటు లైన్లు ఇవ్వడానికి ఇరవెండిలో పనులు ప్రారంభించి శంకుస్థాపన చేసిన విషయం అందరికీ తెలిసిందే.. కానీ ఆ పనిని అర్థాంతరంగా నిలిపివేసి ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారంటూ చెప్పి పూర్తిగా నిలిపివేశారు.భద్రాచలం ఐటిడిఎ, పిఓ చొరవ తీసుకొని అర్థాంతరంగా నిలిచిపోయిన కరెంటు లైన్, ప్రైమరీ హెల్త్ సెంటర్, ఏర్పాటు చేయాలని ఆ రెండు గ్రామాల ప్రజలు వినతిపత్రం అందజేశారు.ఆ రెండు గ్రామాలలో సరైన త్రాగునీరు దొరకక బోరింగ్ ల ద్వారా వచ్చే సుద్ద నీరు తాగి రోగాల బారిన పడుతున్న పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణులు.. సంబంధిత అధికారులు మిషన్ భగీరథ పైప్ లైన్ వేసి మంచినీరు అందించి అక్కడి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడుతారని చేతులెత్తి మొక్కుతున్న రెండు గ్రామాల గిరిజన ఆదివాసీలు.భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని ఈ రెండు గ్రామాలు ఆ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉండి కూడా సరైన సదుపాయాలు లేక విద్యా,వైద్యం త్రాగునీరు మొదలగు ప్రాథమిక అంశాలే అందక అక్కడి గిరిజనులకు శాపంగా మారిన బతుకులు ఎన్నటికీ మారుతాయో అంటూ ఆవేదన చెందుతున్నారు. ఐటీడీఏ పీవో మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వారి సమస్యలను తీర్చాలని కోరుకుంటున్న శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ మరియు చింతకుంట ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు.

# అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసిరండి

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్..

### కాంగ్రెస్ ,బీఆర్ఎస్ , మద్దతుతో కైవసం చేసుకున్న ఇప్ప ఉమారాణి శ్రీనివాస్...

### ఎమ్మెల్యే కేవీఆర్ అవినీతి కింగ్..

### నాపై ఒక్క మరక లేదు: షబ్బీర్ అలీ..

### పట్టణ అభివృద్ధికి రూ.300 కోట్ల ప్రత్యేక నిధులు..

### మార్చి నాటికి తీరనున్న తాగునీటి కష్టాలు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో నూతన మున్సిపల్ చైర్మన్ ఉమారాణి, కౌన్సిలర్లతో కలిసి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయాలు, పట్టణ అభివృద్ధి ప్రణాళికలు మరియు స్థానిక ఎమ్మెల్యే తీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. “ఎన్నికల వరకే పార్టీలు, ఆ తర్వాత అందరి సహకారంతో కామారెడ్డిని అభివృద్ధి చేసుకుందాం అని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మద్దతుతో కలిసి 22 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, 11 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్ల అండతో ఉమారాణి చైర్మన్ గా ఎన్నికయ్యారని, వైస్ చైర్మన్ పదవి బీఆర్ఎస్ కు దక్కిందని ఆయన వివరించారు. అందరం కలిసికట్టుగా పట్టణాన్ని అవినీతి రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. రూ.500 కోట్ల నిధుల లక్ష్యం - రూ.300 కోట్లు ఖరారు కామారెడ్డి అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. నిజామాబాద్ స్మార్ట్ సిటీకి రూ.వెయ్యి కోట్లు ఇస్తున్న నేపథ్యంలో, కామారెడ్డికి కూడా రూ.500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరానని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం, ప్రత్యేక నిధుల కింద రూ.300 కోట్లు ఇచ్చేందుకు హామీ ఇచ్చారని వెల్లడించారు. ఇప్పటికే పట్టణంలో రూ.200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. తాగునీరు మరియు మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రజల ప్రధాన సమస్య అయిన తాగునీటి ఎద్దడిని శాశ్వతంగా దూరం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 80 కిలోమీటర్ల మేర అంతర్గత పైప్‌లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, మార్చి చివరి నాటికి తాగునీటి సమస్యకు పూర్తి పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడతామని, వచ్చే నెలలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అండర్ గ్రౌండ్ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. వీధి వ్యాపారులకు సరైన ఉపాధి చూపిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు చేపడతామని మానవీయ కోణంలో స్పందించారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డిపై విమర్శలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డిపై షబ్బీర్ అలీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. “ఎమ్మెల్యే మాటిమాటికి అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదం. నిజానికి ఆయనే అవినీతి కింగ్. రైతులు డిగ్రీ కళాశాల కోసం సేకరించిన భూములను అరోరా కళాశాలకు అప్పజెప్పిన చరిత్ర ఆయనది అన్నారు. ఆ భూమి పై కాలేజీ వాళ్ళు నేడు రూ.18 కోట్లు అప్పు చేశారు.. ఇది అవినీతి కాదా?” అని ప్రశ్నించారు. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని, 45 ఏళ్లలో తనపై ఒక్క చిన్న కేసు కూడా లేదని గుర్తు చేశారు. గతంలో కేవీఆర్ కు రాజకీయ జన్మనిచ్చింది తానేనని, ఆయనకు ఎమ్మెల్సీ బి-ఫారం ఇస్తే టికెట్ అమ్ముకుని పారిపోయారని ఎద్దేవా చేశారు. “ఆకాశం మీద ఉమ్మితే అది మన మొహం మీదే పడుతుందని ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలి” అని హితవు పలికారు. పాలకవర్గానికి హెచ్చరిక కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రజలు హర్షించేలా పనిచేయాలని, అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని షబ్బీర్ అలీ హెచ్చరించారు. తనకు మంచి పేరు తెచ్చేలా, పారదర్శకమైన పాలన అందించాలని నూతన పాలకవర్గానికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపల్ చైర్మన్ గా తంగేళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ గా పోతంశెట్టి మంజుల ప్రమాణ స్వీకారం




**భువనగిరి ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ నూతన చైర్మన్గా తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ గా పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లను సోమవారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తామని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. తమకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేస్తూ, ప్రజల మండలాలను పొందడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కౌన్సిలర్లను సన్మానించిన బిజెపి నాయకులు



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి ఇటీవల జరిగిన ఎన్నికలలో బిజెపి అభ్యర్థులుగా ఒకటో వార్డు నుండి విజయం సాధించిన బోడ రాధా సురేష్, ఆరవ వార్డు నుండి ఎన్నికైన కర్రె మాధవి ప్రవీణ్ విజయాన్ని హర్షిస్తూ, సోమవారం నాడు బిజెపి మండల మాజీ అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి, చాలు వాళ్ళతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రచ్చ శ్రీనివాస్ లు, నాయకులు గుంటుపల్లి సత్యం, జిల్లా నాయకులు కాదూరి అచ్చయ్య, దొంత భరత్, మండల నాయకులు గోపగాని ప్రసాద్, కోల విక్రం, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సమన్వయంతో ముందుకు సాగుదాం

### మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్...






**ఆలేరు ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తామని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు లు అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగిన మున్సిపల్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి చేయించారు. అనంతరం చైర్మన్ గా బాలమని, వైస్ చైర్మన్గా ఆంజనేయులు లు ప్రమాణం చేసిన అనంతరం మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ముందుకు సాగుదామని ఈ సందర్భంగా వారు కౌన్సిలర్లను కోరారు. పట్టణంలో అపరిచితంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతామని తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ పట్టణం గా తీర్చిదిద్దేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో పట్టణంలోని సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా కృషి చేస్తూ, ప్రజల మందనాలను పొందుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ పస్తం ఆంజనేయులు, పదో వాడు కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్, 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్, 12వ వార్డు కౌన్సిలర్ జీట్ట నీరజ సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, సిపిఎం నాయకులు ఎంఏ ఇక్బాల్, మొరిగాడి రమేష్, సిపిఐ నాయకులు చెక్క వెంకటేష్, మిత్రపక్షల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# సంక్షేమం అభివృద్ధికి బ్లూప్రింట్ లాంటి బడ్జెట్..!! ఎమ్మెల్యే, జయసూర్య..!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని పి4 కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య బడ్జెట్‌పై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-2027 సంవత్సరం బడ్జెట్ సంక్షేమం,భవిష్యత్తుకు బ్లూప్రింట్‌లా ఉందని అన్నారు.ఇది కేవలం గణాంకాల పుస్తకం కాదని,కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్ అని పేర్కొన్నారు.రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశ,దశను చూపే విధంగా బడ్జెట్‌ను రూపొందించారని తెలిపారు.ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు.అన్ని వర్గాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రూ.3,32,205 కోట్లతో భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని,వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు.ధరల స్థిరీకరణ నిధి కింద గత ఏడాది రూ.1200 కోట్లు ఖర్చు చేయగా,ఈ ఏడాది రూ.500 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలుస్తోందని చెప్పారు.ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధికి బలమైన పునాది పడుతుందని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టి.డి.పి పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్ జి.భాస్కర్ రెడ్డి,రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి లాయర్ జాకీర్ హుస్సేన్,పగిడ్యాల మండల టి.డి.పి కన్వీనర్ పలుచా ని.మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివ పార్వతుల కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న..!మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి..!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందుకొట్కూరు నియోజకవర్గం,పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారుజామున వేద పండితులు తెలకపల్లి.రఘురామశర్మ పర్యవేక్షణలో వైభవంగా శివ పార్వతుల కళ్యాణం జరిగింది.తన సొంత గ్రామం పాత ముచ్చుమర్రి శివాలయంలో జరిగే మహా శివరాత్రి విశేష పూజలకు పూజలకు గ్రామ పెద్దల ఆహ్వానం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వేద పండితులు తెలకపల్లి.రఘురామశర్మ పర్యవేక్షణలో పాత ముచ్చుమర్రి శివాలయంలో మహా శివరాత్రి విశేష పూజలు జరిగాయి.అర్ధరాత్రి 12.45 గంటల సమయంలో మహా అద్భుతంగా లింగోద్భావం,సోమవారం తెల్లవారు జామున 12.45 గంటలకు శివపార్వతుల కళ్యాణం కనుల పండుగలా నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి లింగోద్భవ ప్రత్యేక పూజల్లో,శివపార్వతుల కళ్యాణంలో పాల్గొని స్వామి,అమ్మవార్లకు పూజలు చేసి,దర్శనం చేసుకున్నారు.మహా శివరాత్రి విశేష పూజల్లో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లక్ష రూపాయలు గంజాయి పట్టివేత

### స్కూటీ రెండు సెల్ ఫోన్లు స్వాధీనం

### కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** ఒడిస్సా రాష్ట్రం నుండి తూర్పుగోదావరి జిల్లాకు తరలిస్తున్న గంజాయితోపాటు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మంప ఎస్ఐ శ్రీనివాస రావు విశ్వసనీయంగా అందిన సమాచారంతో పై అధికారులు ఆదేశాల మేరకు బూధ రాళ్ల గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనపర్తి గ్రామానికి చెందిన జగరపు సాయికుమార్ (20), పులిగా విజయ్ రాజు( 19) స్కూటీపై వస్తుండగా అనుమానంతో తనిఖీ చేయడంతో 2.215 కిలోల గంజాయి లభించింది అన్నారు దీంతో వారి వద్ద నుండి స్కూటీ రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు నిందితులపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గంజాయి కొనుగోలు నిల్వ రవాణా వినియోగం చట్టరీత్య శిక్షారహమైన నేరమని ఇటువంటి కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే ప్రజలకు అనుమానస్పద సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారం అందవ్వాలని కోరారు.


# మాచవరం బ్రహ్మంగారి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



**మాచవరం ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** మాచవరం లోని విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో స్వామి వారి కళ్యాణ వేడుకలు పురస్కరించుకొని సోమవారం దేవస్థానం ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతుల సమేతంగా పీటల మీద కూర్చొని వ్రతాలను ఆచరించారు. ఆలయ పూజారి తంగెళ్ళపల్లి బ్రహ్మం చారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. అలాగే పూజారి నందా ఆంజనేయులు సత్యనారాయణ స్వామి వారి కథ వృత్తాంతాన్ని భక్తులకు వివరించారు అనంతరం సత్యనారాయణ స్వామి ప్రసాదాలతో పాటు సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణుల సంఘం నాయకులు దేవస్థాన కమిటీ పాల్గొన్నారు

# కామారెడ్డి మున్సిపాల్ చైర్పర్సన్ పీఠం ఇప్ప ఉమారాణి కే..!





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కామారెడ్డి మున్సిపల్ ప్రజలు ఏ పార్టీకి పూర్తి మెజారిటీని ఇవ్వలేదు దీంతో బీఆర్ఎస్ పార్టీ కీలకంగా మారింది. గత మూడు నాలుగు రోజులుగా ఎవరు చైర్ పర్సన్, ఎవరు వైస్ చైర్ పర్సన్ ఏ పార్టీ నుండి వస్తారని ప్రచారం జరిగింది. మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక నిర్వహించాగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా స్వతంత్ర అభ్యర్థి 38 వార్డ్ కౌన్సిలర్ ఇప్ప ఉమారాణి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో నిలువగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 49 వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఇసాక్ ప్రతిపాదించగా, 1 కాంగ్రెస్ పార్టీ, 29వ వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ అంజద బలపరిచారు. ఓటింగ్ నిర్వహించగా ఉమారాణికి అనుకూలంగా 33. ఓట్లు వచ్చాయి. దీంతో ఆమె చైర్పర్సన్ ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారులు విజేతగా ప్రకటించారు. వైస్ చైర్మన్ గా బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12 వార్డ్ కౌన్సిలర్ కాసర్ల గోదావరిని బీఆర్ఎస్ పార్టీకి చెందిన 45వ వార్డు కౌన్సిలర్ పిట్ల వేణుగోపాల ప్రతిపాదించగా, బీఆర్ఎస్ పార్టీకి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ మిర్జా ఆఫీస్ బెగ్ బలపరిచారు. ఓటింగ్ నిర్వహించగా 33 ఓట్లు వచ్చాయి దీంతో వైస్ చైర్మన్ గా ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ కసర్ల గోదావరి, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పాన్ కార్డు నిబంధనల్లో భారీ మార్పులు..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి రానున్న ఆదాయపు పన్ను చట్టం-2025 సామాన్యులకు ఊరటనిస్తోంది. బ్యాంకింగ్ లావాదేవీల్లో రోజువారీ రూ.50 వేల పరిమితిని తొలగించి, వార్షికంగా రూ.10 లక్షలకు మార్చారు. ఆస్తి కొనుగోలుపై పాన్ పరిమితిని రూ.20 లక్షలకు, హోటల్ బిల్లులపై రూ.లక్షకు పెంచారు. రూ.5 లక్షల లోపు వాహనాలకు పాన్ అవసరం లేదు. పన్ను నిబంధనలను సరళతరం చేస్తూ సెక్షన్లను 536కి తగ్గించారు.

## ఏపీలో సైకిల్ ఎక్కనున్న బాలలు.. తీరనున్న నడక కష్టాలు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** ఏపీ ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. మంత్రి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర వార్షికోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లాలో ఈ కార్యక్రమం జరగనుంది. మంత్రి నారాయణ 6,500 సైకిళ్లను, సర్వేపల్లిలో ఎమ్మెల్యే సోమిరెడ్డి 3,132 సైకిళ్లను విద్యార్థులకు అందజేయనున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఈ ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టే అవకాశం ఉందని భోగట్టా.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. నెలాఖరున వర్షాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సోమవారం అల్పపీడనంగా మారనుంది. దీని ప్రభావంతో ఈనెల 25 నుంచి 28 వరకు తెలంగాణ, ఏపీలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు ఏపీ రాష్ట్రంలో చలి తీవ్రత తగ్గి పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రత 30 డిగ్రీలు దాటగా, నెలాఖరుకు గరిష్ఠంగా 40 డిగ్రీలకు చేరే సూచనలున్నాయని అధికారులు హెచ్చరించారు.

## తెలంగాణ జాగ్రతి పార్టీ లో చేరిన చింతల రాజలింగం

-57 ఎస్సీ కులాల అధ్యక్షుడు ఐక్యవేదిక




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కు చెందిన చింతల రాజలింగం ఎస్సీ 57 కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా, మూడు దశాబ్దాలుగా మా 57 కులాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న వ్యక్తి. గత 30 సంవత్సరాలనుండి పదవుల కోసం కాకుండా ప్రజల గౌరవం కోసం, వారి హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం సాగిన ఉద్యమంలో కుల ధృవీకరణ పత్రాల సమస్యల నుంచి ప్రారంభించి, అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడే నిలబడి పోరాడారు. జిల్లాల్లోనైనా, మండలాల్లోనైనా, ఏ గ్రామంలోనైనా మా కులాల వారికి కష్టం వచ్చిందంటే ముందుండి ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిల వరకు వెళ్లి న్యాయం సాధించేవరకు పాటుబడ్డారు. ప్రజల కన్నీళ్లు తుడవడం వారి గౌరవం కాపాడటం బాధ్యతగా భావించారు. ఇప్పటికీ అదే పోరాట పథంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నాను. సామాజిక న్యాయం నిజంగా సాధించాలంటే రాజకీయ శక్తి అవసరం ఈ సత్యాన్ని గట్టిగా నమ్మి, కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి పార్టీలో సోమవారం అధికారికంగా చేరారు. తెలంగాణ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు నిజంగా ఎదగాలంటే మాటలతో కాదు శక్తివంతమైన వేదికతో, దిశానిర్దేశంతో, ఉద్యమ ఆత్మతో ముందుకు రావాలని,ఆ వేదిక జాగృతి పార్టీ అని నాకు నమ్మకం వచ్చిందని నా చేరిక వ్యక్తిగత నిర్ణయం కాదని ఇది 57 కులాల ఆత్మగౌరవ ప్రతిజ్ఞ అని తెలియజేసారు. ఇది రాజకీయ అడుగు కాదు ఇది సామాజిక విప్లవానికి నాంది అన్నారు. ఇది సాధారణ ప్రకటన కాదు ఇది న్యాయం కోసం యుద్ధ పిలుపు. ఇప్పటి నుంచి నా పోరాటం మరింత ఉత్సాహంతో, మరింత దృఢసంకల్పంతో కొనసాగుతుందన్నారు.57 కులాల హక్కులు సాధించే వరకు... ప్రజల గౌరవం నిలబెట్టే వరకు... మా వర్గాల రాజకీయ స్వరాన్ని శక్తివంతం చేసే వరకు. నేను ఆగను అని తెలియజేశారు.


## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా




**జనగామ ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** పట్టణంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని మూడో వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన సిపిఎం పార్టీ అభ్యర్థి బూడిద జ్యోతి గోపి అన్నారు. సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమెతో కౌన్సిలర్ గా ఆర్డీవో గోపీనాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఆశలను కాపాడుకుంటూ, వార్డుతోపాటు పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల కౌన్సిలర్లు పట్టణ అభివృద్ధి కోసం సమన్వయంగా ముందుకు సాగుదామని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ఏడాదికి రెండు ఇంజక్షన్లతో బిపి నియంత్రణ

పరిశోధనలో వైద్య పరిశోధకులు....



**ఆలేరు ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** లాన్సెట్ తాజా అధ్యయనాల మేరకు రక్తపోటు నియంత్రణ రోజువారి మాత్రలు వేసుకోవాల్సిన అవసరం లేదని తేలింది. రానున్న రోజులలో సంవత్సరానికి రెండు ఇంజక్షన్లు వేయించుకుంటే చాలు అని వైద్య పరిశోధకులు తెలిపారు. ఈ దిశగా శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు సత్ఫలితాలు ఇచ్చాయని ప్రముఖ మెడికల్ జనరల్ లాన్సెట్ ఈ మేరకు వెల్లడించింది. వాన్సేట్ వివరాల మేరకు అమెరికాకు చెందిన రోస్ అండ్ అలైనేలమ్ ఫార్మాస్యూటికల్స్. ఆర్ఎన్ఏ టెక్నాలజీతో జిలేబెసిరన్ అనే ఇంజక్షన్ ను తయారుచేసి, బీపీని నియంత్రించేందుకు కృషి చేస్తుంది.

## జి.మల్లాపురంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం



**క్రిష్ణగిరి ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని పోతుగల్లు పంచాయతీ మజార జి. మల్లాపురం గ్రామంలో సోమవారం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారికి కొర్రా నాగరాజు కుటుంబ సభ్యులు జెడ్పిటిసి సభ్యురాలు కేశ సుభాషిని, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి శాస్త్రోత్తంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిపించారు. అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు.

# మహాశివరాత్రి సందర్భంగా రంపలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా







**రంపచోడవరం, ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం రూరల్ మండలం రంప గ్రామంలోని శ్రీ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. చోళుల కాలానికి చెందిన ఈ ప్రాచీన శివాలయంలో జరిగిన ఈ వేడుక భక్తుల భక్తి, ఉత్సాహాలతో అద్భుతంగా సాగింది. 12వ శతాబ్దంలో నాగవంశీయులచే ప్రతిష్ఠించబడిన ఈ ఆలయం ప్రాంతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు నిలయంగా నిలుస్తోంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణంలో కళకళలాడింది. సన్నాయి మేళాలు, మంగళవాయిద్యాల నడుమ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. ఈ వేడుకను ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాష్ట్ర ఎస్.టి. కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి సతీసమేతంగా పాల్గొని కళ్యాణానికి పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. అలాగే సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. సన్యాసినాయుడు కూడా సతీసమేతంగా హాజరై కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా నిలిపారు. కళ్యాణ మహోత్సవంలో వరుడి తరఫున రాజవంశ వారసులు, వధువు తరఫున స్థానిక వ్యాపార సంస్థల యజమానులు ముఖ్య పాత్ర పోషించారు. వేలాది మంది భక్తులు, స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. సమరత సేవా ఫౌండేషన్, హిందూ ధర్మ ప్రచార భక్త మండలి, విశ్వ హిందూ పరిషత్, వనవాసి కళ్యాణ ఆశ్రమ వంటి ధార్మిక సంస్థల ప్రతినిధులు, సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వెంకటరామారెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాచీన ఆలయంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి వేడుకలను మరింత వైభవంగా నిర్వహిస్తూ ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవం రంప ప్రాంతంలో భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ప్రాంతీయ ప్రజలు, గిరిజనులు, భక్తులు కలిసి పాల్గొనడం ఈ వేడుకకు ప్రత్యేకతను తీసుకువచ్చిందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి చర్యలు మాజీ ఎంపీ రత్నబాయి సేవలకు నివాళి







**రంపచోడవరం, ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా, రంపచోడవరం కేంద్రం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్.టి. కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి రంపచోడవరం కేంద్రంలోని తన నివాసంలో గిరిజన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే మాజీ రాజ్యసభ సభ్యురాలు తడపట్ల రత్నబాయి మృతి పట్ల ఆమె నివాసానికి వెళ్లి నివాళులు అర్పించారు.

### ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ

గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఎస్.టి. కమిషన్ చైర్మన్ రంపచోడవరం కేంద్రంలో ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### తడికవాగు గ్రామ సమస్యలు

చింతూరు మండలం మోతుగూడెం పంచాయతీ పరిధిలోని తడికవాగు గ్రామ ప్రజలు భూమి పట్టాలపై పూర్తి సర్వే చేపట్టాలని కోరారు. గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. ప్రతి కుటుంబానికి పక్కా గృహాలు కల్పించాలని, ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### రాజుపేట గ్రామ అభివృద్ధి పనులు

గంగవరం మండలం సూరంపాలెం పంచాయతీ పరిధిలోని రాజుపేట గ్రామంలో ఎం.పి.పి. పాఠశాల నిర్మాణ పనులు నిలిచిపోయాయని గ్రామస్తులు తెలిపారు. రహదారి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, తక్షణ చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు.

### సమస్యల పరిష్కారానికి హామీ

గ్రామాల నుంచి అందిన అర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారు. గిరిజనుల అభివృద్ధి కోసం పూర్తిస్థాయి బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు.

### రత్నబాయి నివాసానికి వెళ్లి నివాళులు

ఈ కార్యక్రమం అనంతరం మాజీ ఎంపీ తడపట్ల రత్నబాయి నివాసానికి చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

### సేవలను స్మరించిన చైర్మన్

గిరిజన సమాజం ఒక గొప్ప నాయకురాలిని కోల్పోయిందని పేర్కొన్నారు. ఆమె జీవితాన్ని గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం అంకితం చేసిన వ్యక్తిగా కొనియాడారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీగా పలు పదవుల్లో పనిచేస్తూ గిరిజన హక్కుల కోసం నిరంతరం పోరాడారని తెలిపారు.

### అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశంసలు

విద్య, వైద్యం, రహదారులు, తాగునీటి వంటి ప్రాథమిక సదుపాయాల అభివృద్ధికి అనేక గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టించి వేలాది కుటుంబాలకు ఉపశమనం కలిగించారని పేర్కొన్నారు. గిరిజనుల ముద్దుబిడ్డగా ఆమె పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు.

### గిరిజన సమాజంలో విషాదం

ఆమె మృతి వార్తతో గిరిజన గ్రామాలన్నీ దుఃఖసాగరంలో మునిగిపోయాయని, ప్రజల గుండెల్లో ఆమె సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అభిప్రాయపడ్డారు. ఇది గిరిజన సమాజానికి తీరని లోటని అన్నారు.

### ఆశయాలను కొనసాగిద్దాం

కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఆమె ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించగలమని పేర్కొన్నారు.

# తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేతులు మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి



**కాకినాడ జిల్లా గండేపల్లి ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** ఆరోగ్య సమస్యలతో వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో భాగంగా సోమవారం కాకినాడ పార్లమెంట్ పరిధిలోని 7 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. దాదాపు 4 లక్షలు విలువైన చెక్కులను కాకినాడలో ఎంపీ వారి కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ స్వయంగా లబ్ధిదారులకు చెక్కులను అందించారు అందులో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలఅధ్యక్షులు ఉలిసి అయిరాజ్ అభ్యర్ధన మేరకు జగ్గంపేట నియోజకవర్గనికి చెందిన మల్లేపల్లి గ్రామ వాస్తవ్యలు పితాని నల్లబ్బాయి కి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేయడం జరిగిందిఈ సందర్భంగా ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూటమి ప్రభుత్వం వారి పక్కనే నిలబడుతుందని నియోజకవర్గం లో ఎటువంటి ప్రజా అవసరలున్న వారికీ జనసైనికులు అండగా నిలబడి వారి సమస్యలు పరిష్కరానికి ప్రయత్నం చెయ్యాలని జనసైనికులకు ఎంపీ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించడం తన ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సింగూలూరి రాందీపు,గవిని దుర్గాప్రసాద్, జగ్గంపేటమండలయువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, బీసీ సెల్ అధ్యక్షులు పితాని వీరబాబు,క్రియావాలంట్రీ ఉలిసి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వ్యాన్ లో 82 కేజీల గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు.

కొయ్యూరు సీఐ శ్రీనివాస్ వెల్లడి



**కొయ్యూరు, ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** రహస్య మార్గం ద్వారా గంజాయినీ వ్యాన్ లో తరలిస్తూ ఇద్దరు వ్యక్తులను మాటు వేసి పట్టుకున్నట్లు కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ లు తెలిపారు. ఈ మేరకు సి ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తమకు అందిన సమాచారం మేరకు కొయ్యూరు మండలం శివారు యూ. చిడీపాలెం జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించగా సోమవారం 2 గంటలకు భూదరాళ్ళ వైపు నుండి వస్తున్న ఒక అశోక్ లైలాండ్ వాహనం వస్తున్నట్లు తెలిపారు. ఆ వాహనాన్ని తనిఖీ చేస్తుండగా చూసి వారు వెనక్కి తిరిగి పారిపోవటానికి ప్రయత్నించి సమయంలో వారిని వెంటాడి పట్టుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సి ఐ తెలిపారు. పట్టుకున్న వ్యాన్ బాడి కింద భాగంలో ఈ గంజాయి ప్యాకెట్ల ను అమర్చి తరలిస్తున్నట్లు తెలిపారు.ఒడిసా రాష్ట్రం డ్రైవర్ వంతల ప్రసాద్, చెన్నై కి చెందిన శంకర్ ను అరెస్టు చేసి వారి నుంచి 83 కేజీల గంజాయి పెకెట్ల్ ను స్వాధీన పరచుకున్నట్లు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిషోర్ వర్మ, సి ఐ శ్రీనివాసరావు లు తెలిపారు.

## నేడు చెరుకుపల్లి లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం

**(రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని అధికారులు, స్వర్ణ గ్రామ సిబ్బంది నేడు చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించే కలెక్టర్ సమావేశానికి విధిగా హాజరు కావాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని మండలంలోని వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులు ,సిబ్బందితో సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎవరికి ఎటువంటి సెలవులు లేవని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరుకావాలని హాజరు కాని వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

## రాజమండ్రి ఎంపీ ని కలిసిన హెచ్పీసీఎల్ కార్మికులు



**గోకవరం ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం వీరలంక పల్లి గ్రామంలో 10 సంవత్సరాలగా పనిచేస్తున్న కార్మికులను సరైన పద్ధతిలో పిఎఫ్ డబ్బులు సరైన సమయంలో ఇవ్వకపోవడం 8 నెలలుగా పెండింగ్లో ఉండడం హెచ్పీసీఎల్ సిబ్బందికి కూడా కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోకపోవడంతో ఈరోజు విసిగి చెంది రాజమండ్రి ఎంపీ అయినా దగ్గుపాటి పురందేశ్వరి గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించిన హెచ్పీసీఎల్ యూనియన్ సభ్యులు కట్ట శ్రీరామ్ తదితరులు వెళ్లి సమస్య పరిష్కారం చేయాలని పురందేశ్వరి గారికి చెప్పడం జరిగిందని యూనియన్ ప్రెసిడెంట్ కట్టా శ్రీరామ్ అన్నారు.

# జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా

**జనగామ ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** జనగామ మున్సిపల్ ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. 30 మంది సభ్యులు ఉన్న మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి 13, బిఆర్ఎస్ పార్టీకి 13 మంది కౌన్సిలర్లు ఉన్నారు. నలుగురు స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచారు. నలుగురు స్వతంత్ర అభ్యర్థులు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలలో కీలకంగా మారారు. 5వ వార్డ్ కౌన్సిలర్ మిద్దెపాక భాస్కర్, 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండులు కాంగ్రెస్ గూటికి చేరగా, 8వ వార్డ్ కౌన్సిలర్ సందుపట్ల మంజుల, 23వ వార్డు కౌన్సిలర్ భూష పర్వతాలు బిఆర్ఎస్ తో ఉండిపోయారు. భారీ బందోబస్తు నడుమ సోమవారం క్యాంపు నుండి నేరుగా జనగామ మున్సిపాలిటీకి చేరుకున్న కౌన్సిలర్లు మొదట ప్రమాణ స్వీకారం చేపట్టిన అనంతరం వీడియో ప్రజెంటేషన్ సమక్షంలో అక్కడికి హాజరైన సభ్యులందరికీ సంతకాలు సేకరించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జనగామ ఆర్డీవో గోపీరామ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ అభ్యర్థిగా కడకంచి బాలమణి పేరును 15వ వార్డు కౌన్సిలర్ పాండు సూచించగా, బిఆర్ఎస్ పార్టీ నుండి చైర్మన్ గా గోపగాని సుగుణాకర్ ను తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గుడిగంటి వెన్నెల ప్రతిపాదించారు. ఇరుపార్టీల నుండి కౌన్సిలర్లు వారి వారి చైర్మన్ అభ్యర్థులను బలపరచాల్సి ఉండగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల అధికారితో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు, ఈ విషయంపై ఇప్పటికే పోలీస్ స్టేషన్లో కేసు నమోదయిందని అన్నారు, రేపటి



వరకు చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలని కోరారు. దీంతో 15 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎన్నికల అధికారి పోడియం ఎదుట బైఠాయించి చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలని పట్టుబట్టారు. పూర్తి కోరమ్ ఉన్నందున ఎన్నికలు వాయిదా వేసే అవకాశం లేదని గోపి రామ్ పదేపదే చెబుతూ వచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే సభ్యులకు స్వేచ్ఛ కావాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు అన్నారు, రేపటి వరకు వాయిదా వేయాలని కాంగ్రెస్ సభ్యులు పట్టుబట్టడంతో ఆందోళన వాతావరణం నెలకొన్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి ఈ ఎన్నికను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహా ఆ పార్టీకి చెందిన15 మంది కౌన్సిలర్ లు మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి కాంగ్రెస్ పార్టీ పోలీస్ బలగాలను ఉపయోగించి ఎన్నికలను వాయిదా వేయించిందని నిరసన వ్యక్తం చేశారు, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి పండరీ చేతన్ లు ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని ధ్వజమెత్తారు, తప్పుడు కేసులు నమోదు చేసి వాస్తవాలను వక్రీకరిస్తున్నారని ఈ సందర్భంగా పల్లా మండిపడ్డారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆ పార్టీ కౌన్సిలర్లతో సహా ఆందోళన చేపట్టారు. పళ్ళ ఆందోళనపై స్పందించిన ఎంపీ చామల మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లను బెదిరింపులకు గురి చేస్తున్నారని మారుపించారు, ఇలాంటి సమయంలో ఎన్నికలు నిర్వహించడం సబబు కాదని తాము కోరడంతో రిటర్నింగ్ అధికారి వాయిదా వేసినట్లు చెప్పారు. ఇదిలా ఉంటే 15వ వార్డు సభ్యుడు మారబోయిన పాండు, 5వ వార్డు సభ్యుడు మిద్దపాక భాస్కర్ల ను ఎమ్మెల్యే పల్లా బెదిరింపులకు దిగుతున్నారని, వారికి ప్రాణహాని ఉందని మీడియా ఎదుట వారు వాపోయారు. కౌన్సిలర్లు ఆ తర్వాత తిరిగి క్యాంపుకు వెళ్లిపోయారు. ఆధ్యాంతం ఆసక్తిగా మారిన ఈ ఎన్నిక ఎట్టకేలకు వాయిదా పడింది. మంగళవారం అయిన సజావుగా ఈ ఎన్నిక జరుగుతుందా, లేదా అనేది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగా మారింది.

# అనైతికంగా గెలిచిన చైర్మన్ ఎన్నిక ప్రజాస్వాగతం

## బిజెపి కౌన్సిలర్ల ఆరోపణ...







**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులను తరోబాలకు గురిచేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తి మున్సిపల్ చైర్మన్ గా కావడం దురదృష్టకరమని బిజెపి కౌన్సిలర్లు కర్రే మాధవి ప్రవీణ్, బోడ రాధా సురేష్ లో ఆరోపించారు. సోమవారం నాడు మున్సిపల్ కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారానికి వెళ్లే ముందు పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రదర్శనగా బయలుదేరి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ అనైతికంగా గెలిచిన వ్యక్తి మున్సిపల్ చైర్మన్ గా కావడం బాధాకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజల హక్కు అని గుర్తు చేశారు. ప్రజల ఓటు హక్కును కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై ఏకగ్రీవం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తమపై నమ్మకంతో తమకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యం, పట్టణ మాజీ అధ్యక్షులు శ్యామ్, ప్రధాన కార్యదర్శులు జెల్ల భానుచందర్, మందోజ్ నరేష్, సీనియర్ నాయకులు తాళ్లపల్లి భాస్కర్ రెడ్డి, లంకలపల్లి శ్రీనివాస్, రంగ సత్యం, రేఖ, వీరేష్, కార్యదర్శులు దొమ్మాట ప్రభాకర్, సురేష్, ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, మండల ప్రధాన కార్యదర్శి జి ప్రసాద్, బండి మహేష్, మీరా శంకర్, కుమార్, సాయి, వినోద్, బుచ్చిబాబు, దేవేందర్, వంశి, శ్రీషల్యం, నాగరాజు, కర్రె శ్యాం, శంకర్ చారి, శ్రీకాంత్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలపై ఎంఐఎం నాయకుల హర్షం

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 16. అఖండ భూమి న్యూస్ :** మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్‌లను అన్ని రాజకీయ పార్టీల ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మేయర్‌గా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన జి. మమత, డిప్యూటీ మేయర్‌గా మారేపల్లి సురేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ప్రజాస్వామ్యానికి మంచి సంకేతమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఐఎం జిల్లా అధ్యక్షులు హాది, ఇన్‌చార్జ్ జాబేర్, ఎంఐఎం కార్పొరేటర్లు, పట్టణ అధ్యక్షుడు సాదత్ తదితరులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం అన్ని పార్టీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి నూతన ఆనవాయితీకి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యేను నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా హాది మాట్లాడుతూ, రాజకీయ భేదాలను పక్కనబెట్టి నగర అభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న నిర్ణయం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుందని తెలిపారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు మహబూబ్‌నగర్ నగర అభివృద్ధికి కొత్త దిశను చూపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, నాయకులు తఖి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలకు వికారాబాద్ క్రీడాకారులు సిద్ధం

## జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి స్నేహ మెహ్రా




**వికారాబాద్. ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్-2026 పోటీలకు వికారాబాద్ జిల్లా క్రీడాకారులు సిద్ధమవుతున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రేపటి నుంచి ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి క్రీడలకు ఛార్మినార్ జోన్ తరపున జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులతో సోమవారం జిల్లా ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో నిరంతరం ఒత్తిడిని ఎదుర్కొంటారని, అలాంటి సమయంలో క్రీడలు వారికి మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు తన ప్రతిభను చాటి, క్రమశిక్షణతో ఆడి జిల్లాకు, ఛార్మినార్ జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడల్లో కేవలం గెలుపు--ఓటములు మాత్రమే లక్ష్యం కాదని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనడం ముఖ్యమని తెలిపారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతి క్రీడాకారుడిని వ్యక్తిగతంగా అభినందించిన ఎస్పీ, వారికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి గ్రూప్ ఫోటోలో పాల్గొని వారిలో నూతనోత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఐలు డేవిడ్ విజయ్ కుమార్, శ్రీశైలం, నాగరాజు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్షర చిట్ ఫండ్ డైరెక్టర్ శ్రీవిద్య అరెస్ట్, జైలుకు తరలింపు



**హనుమకొండ ఫిబ్రవరి 16.(అఖండభూమి న్యూస్):** అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ బేరాల శ్రీవిద్యను ఆదివారం రాత్రి సుబేదార్ పోలీసులు బెంగళూరు విమానాశ్రయంలో అరెస్టు చేశారు. అనంతరం న్యాయమూర్తి ముందు హాజరు పరిచి, తరలించారు. అక్షర చిట్ఫండ్ సంస్థలు వేసిన వందల మంది బాధితులకు ముగిసినప్పటికీ యాజమాన్యం డబ్బులు ఇవ్వకుండా మోసం చేయడంతో అనేకమంది బాధితులు సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చిట్ఫండ్ సంస్థ చైర్మన్ శ్రీనివాసరావు పై పలు కేసులు నమోదు చేసి, రెండుసార్లు జైలుకు సైతం పంపించారు. మరో రెండు కేసులలో శ్రీనివాసరావు, ఆయన భార్య శ్రీవిద్య నిందితులుగా ఉన్నారు. పోలీసులకు చిక్కకుండా గత కొంతకాలంగా తప్పించుకుని తిరుగుతున్నారు. శ్రీవిద్య అమెరికా నుండి వస్తుండగా బెంగళూరు ఎయిర్ పోర్టులో పోలీసులు అరెస్టు చేసి, హనుమకొండ జిల్లా జడ్జి ముందు హాజరు పరిచి, నర్సంపేట జైలుకు తరలించినట్లు సుబేదారి ఇన్స్పెక్టర్ రంజిత్ తెలిపారు.

# సహజ సిద్ధ కళ్ళు ద్వారా అనేక ప్రయోజనాలు





**రాజపేట ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** కుండలలో, లీటర్ సీసాలలో తెల్లగా నూరుగులు పొంగుతున్న తాటికల్లును మోదుగు ఆకులలో సేవిస్తుంటే, ముక్కుపై పడుతున్న తుంపర్లతో, సప్పనాజు రుచితో ఆ మజానే వేరుగా ఉంటుందని కళ్ళు ప్రియులు అన్నారు. గీతా కార్మికులు తాటి చెట్టు నుండి సేకరించే సహజ సిద్ధమైన వరప్రసాదిని అయిన సహజ పానీయం తాటికల్లు. పొద్దాడు, పరుపు దాడు, పండు తాడు వంటి మూడు రకాలుగా తాటిచెట్ల నుండి గీతా కార్మికులు కల్లును సేకరిస్తుంటారు. ఇలాంటి ఎంతో మధురమైన పానీయం పల్లెల్లో కాకుండా పట్నం వారు సైతం సేవించడానికి గ్రామాలకు వచ్చినప్పుడు ఇష్టపడుతుంటారు. జనవరి నుండి మార్చి వరకు రెండు నెలలు పారే పొద్దాడు కళ్ళు ఆరోగ్యపరమైన లాభాలు చేకూరుతాయని భావించి సేవించడానికి కళ్ళు ప్రియులు అమితంగా ఇష్టపడతారు. ఉదయం పూట తీసే పోతాడు కల్లును మరీ ఎక్కువగా ఇష్టపడి సేవిస్తుంటారు. రాజపేట మండలంలోని కొత్త జాల, నేమిలే, దూది వెంకటాపురం, బసంతపురం, పారుపల్లి తాటి వనాలతోపాటు ఆలేరు నియోజకవర్గం లోని అనేక గ్రామాలలో ఉన్న తాటి చెట్ల నుండి గీతా కార్మికులు కల్లును సేకరిస్తుంటారు. ఉదయం పూట తీసే రెండు లీటర్ల తీసాకు 200 రూపాయలు, సాయంత్రం పూట సేకరించే కల్లుకు 150 రూపాయలుగా నిర్ణయించి, గీత కార్మికులు విక్రయించి, తమ జీవనోపాధిని పొందుతున్నారు....

# పెద్దపటంతో సింగారంలో ఉత్సవాలు



**రాజపేట ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని సింగారం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం నాడు పలు విశేష కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉదయం రుద్ర హోమం, పూర్ణాహుతి, పెద్దపటం, అన్న ప్రసాద వితరణ, వాహన పూజ అనంతరం ఎడ్లబండ్లు ఆలయం చుట్టూ తిరగడం, పద్మశాలి సంఘం వారిచే ఊరేగింపు సేవ అనంతరం ఒగ్గు కళాకారుల బృందం చే బొగ్గు కథా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పచ్చని తోరణాలు, పూలమాలతో అలంకరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక దుకాణాలు వెలిశాయి. ప్రధాన అర్చకులు మామిడాల రోహిత్ ఆచార్యులు, అర్చకులు కొక్కొండ నరసింహ చారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కర్ణ కరుణాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఆకుల శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ బోనాల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి గుర్రాల నరేష్ యాదవ్, సహాయ కార్యదర్శి తుమ్మల భూపాల్ రెడ్డి, కోశాధికారి గుర్రాల బిక్షపతి, కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ ప్రమీల పాండరి, ఉప సర్పంచ్ కొవ్వూరి కరుణాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామపుర ప్రముఖులు, దాతలు, తదితరులు పాల్గొన్నారు....

## కాటమయ్య గౌడ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ





**రాజపేట ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ త్రిలింగ బసవేశ్వర స్వామి ఆలయంలో కాటమయ్య గౌడ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం నాడు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బసవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలు, భక్తులతో కలిసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాటమయ్య గౌడ సేవా సమితి అధ్యక్షులు ఉట్కూరి సంపత్ గౌడ్, ఉపాధ్యక్షులు పాండవుల వెంకటేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ



**రాజపేట ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని గ్రామంలో సోమవారం నాడు మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులి రాజు, ఉపసర్పంచ్ మార్క శివ, కాంగ్రెస్ నాయకులు ధర్మ హరినాద్ రెడ్డి, జెట్ట సిద్ధులు, చామకూర శేఖర్ రెడ్డి, మహిళా సంఘాల అధ్యక్షురాలు మేక లత, భువనగిరి శోభ, గుత్తేదారులు రాపోలు భాస్కర్ రెడ్డి, పాల్వాయి భరత్ రెడ్డి, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు లాకర్లలోని బంగారాన్ని కొట్టేసిన అసిస్టెంట్ మేనేజర్



**ఆలేరు ఫిబ్రవరి 16.(అఖండభూమి న్యూస్):** బెంగళూరులో ఆన్లైన్ గ్యాంబ్లింగ్ లకు అలవాటు పడ్డ ఓ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్, ఖాతాదారులకు చెందిన 2.7 కేజీల బంగారాన్ని (దాదాపు నాలుగు కోట్ల రూపాయలు) కొట్టేశాడు. ఇండియన్ బ్యాంకు చెందిన కిరణ్ మేనేజర్ లేని సమయంలో తన లాకర్ యాక్సిస్తో కస్టమర్ల బంగారాన్ని కొట్టేశాడు. ఆ బంగారాన్ని తాకట్టు పెట్టి ఎంజాయ్ చేసేవాడు అని తెలిపారు. ఓ మహిళ తన తీసుకువెళ్లేందుకు రావడంతో కిరణ్ గుట్టు రట్టయింది. కిరణ్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు 700 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు....

# చైర్మన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి జలక్

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక సోమవారం నాడు జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, వైస్ చైర్మన్ గా బరిగే రమ్య రామచందర్ ఎన్నిక సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన ఏకైక కౌన్సిలర్ సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించడం సంచలనంగా మారింది. సత్యనారాయణ వ్యవహారాన్ని ఆ పార్టీ నాయకత్వం ఏం చేస్తుందో చూడాల్సిందే. చావు తప్పి కన్నులట్టబోయిన చందంగా ఏకైక కౌన్సిలర్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది....

## బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ను అడ్డుకున్న పోలీసులు



**జనగామ ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** జనగామ మున్సిపల్ కౌన్సిలర్ హాఫీజ్ ఫాతిమాను పోలీసులు మున్సిపల్ కార్యాలయం వద్ద అడ్డుకున్నారు. ఆమె కిడ్నాప్ గురైందని ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు. ఆమెను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేయడంతో తనను ఎవరు కిడ్నాప్ చేయలేదని, తాను బిఆర్ఎస్ పార్టీలోనే గెలిచానని, ఆ పార్టీలోనే కొనసాగుతానని తెలుపుతూ పోలీసులను దాటుకుని కార్యాల లోపలికి వెళ్ళింది.

# వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న సిపిఐ నారాయణ



**ఆలేరు ఫిబ్రవరి 16. (అఖండభూమి న్యూస్):** అనేక దశాబ్దాల పాటు దేవుడు లేడు అని నమ్మిన సిద్ధాంతం నుండి, వయసు మళ్లిన తర్వాత అంతా ఆ దేవుడే చూసుకుంటాడు అనే ఆధ్యాత్మిక బాటలోకి సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ రావడం పలువురు ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని నారాయణ దర్శించుకుని ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయడం పట్ల పలువురు తమదైన శైలిలో విశ్లేషించుకుంటున్నారు. మార్క్సిస్టు గ్రంథాలు ఎంత చదివిన దొరకని ప్రశాంతత, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత దొరుకుతుందని ఆయన గ్రహించడం సంతోషకరం అని అన్నారు. ఎర్రజెండా నీడలో ఎన్ని విప్లవాలు చేసిన, ఆఖరి మధ్యలో కాషాయపు వెలుగు, ఆధ్యాత్మిక శాంతి అవసరమని ఆయనకు అర్థమైందని పలువురు గుసగుసలాడుతున్నారు. నాస్తిత్వం అనేది కేవలం యవ్వనపు ఆవేశం మాత్రమేనని, వయసు పెరిగే కొద్దీ ఆ పరమాత్ముని ఉనికిని కాదనలేమని సిపిఐ నారాయణ దర్శనం నిరూపిస్తోందని చెబుతున్నారు. ఇది రాజకీయ మలుపు కాదు, ఆత్మకనుకున్న సత్యం అని అంటున్నారు. గతంలో విప్లవ గాయకుడు గద్దర్, ఎం ప్రసాదరావు, శ్రీశ్రీ, రాహుల్ సాంకృత్యాన్ వంటి దిగ్గజాలు ఇదే బాటలో పయనిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. ఎంతటి కరుడుగట్టిన విప్లవ కారుడైన, ఆఖరికి సత్యం వైపుకు రావాల్సిందే అని అంటున్నారు....

# టిడిపి కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి





**క్రిష్ణగిరి సెప్టెంబర్16 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి బాట లో పయనిస్తున్నదని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. సోమవారం చుంచు ఎర్రగుడి గ్రామానికి విచ్చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజుకు టిడిపి నాయకులు ప్రకాష్ గౌడ్, శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ లు మద్దిలేటి, రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ కత్తి నాగేష్, పుల్లయ్య తదితరులు ఘన స్వాగతం పలికి శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ప్రధమంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఎంపీ పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు ఏర్పాటు చేసిన వృషభాల బండలాగుడు, కబడ్డీ పోటీలను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం లోని క్రిష్ణగిరిలో ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ తో పాటు ఎంపీ నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా త్వరలోఎంపీ నిధులతో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపశీ నిర్మిస్తామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు.

## బండలాగుడు,కబడ్డీ విజేతలకు బహుమతుల ప్రదానం





**క్రిష్ణగిరి సెప్టెంబర్16 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సిహెచ్.ఎర్రగుడి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన వృషభాల బండలాగుడు, కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రకాష్ గౌడ్, శేఖర్ గౌడ్ మాజీ సర్పంచులు మద్దిలేటి, రామాంజనేయులు పెద్దమద్దయ్య,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామిస్వామి కళ్యాణోత్సవం





**మాచవరం ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని వేమవరం లో వేంచేసియున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణోత్సవము మహాశివరాత్రి పురస్కరించుకుని ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కళ్యాణ క్రతువులో విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం రక్షాబంధన మధుపర్కం కన్యాదానం యజ్ఞోపవీతం జిలకరబెల్లం మాంగళ్య ధారణ అక్షతారోపణం బ్రహ్మముడితో స్వామి వారి కళ్యాణాన్ని గ్రామ పురోహితులు జానపాటి సీతారామశర్మ వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు .కాలజ్ఞాని అయిన వీరబ్రహ్మేంద్రస్వామి నామస్మరణతో దేవాలయం మారు మోగింది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు అన్నప్రసాదం ను స్వీకరించారు ఈ కార్యక్రమములో దేవాలయం అభివృద్ధి కమిటీ గ్రామ భక్తులు ఆలయ అర్చకులు బ్రాహ్మచారి తదితరులు పాల్గొన్నారు


## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ఇజ్రాయిల్ పేటకు చెందిన చేదురి చిన్న సుధాకర్, దయమ్మ దంపతుల జేష్ట కుమారుడు టీడీపీ యువ నాయకులు, 3వ వార్డు మెంబర్ చేదూరి కిషోర్–శ్వేత వివాహం సోమవారం పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాలులో వైభవంగా జరిగింది. ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు ,మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి,పోట్ల గోవిందు, షేక్ మాబు, మేకల వలరాజు యాదవ్, వేగినాటి శ్రీనివాస్, సెనగ నారాయణ రెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డి, షేక్ మస్తాన్ వలి, పెరుమళ్ళ మల్లికార్జున, కేసనపల్లి మల్లికార్జున, నవజీవన్ ఫెలోషిప్ పాస్టర్ మకాం జీవయ్య, ఒంగోలు మూర్తి రెడ్డి,జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## కోటప్పకొండలో విషాదం..

యువకుడు గల్లంతు..!



**చిలకలూరిపేట ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్లలో విషాదం చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా కందుకూరు మండలం సింగమనేనిపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు మొక్కు తీర్చుకునేందుకు వచ్చారు. మార్గమధ్యంలో నరసరావుపేట మండలం పరిధిలోని పెట్లూరివారిపాలెం వద్ద ఉన్న చిలకలూరిపేట మేజర్ కాలువలో స్నానానికి దిగగా, నీటి ప్రవాహానికి రోహిత్ (21) కొట్టుకుపోయి గల్లంతయ్యాడు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## వైభవంగా శ్రీ ఉమామహేశ్వరుల కళ్యాణం



**క్రిష్ణగిరి ఫిబ్రవరి16(అఖండ భూమి న్యూస్)** మండల పరిధిలోని లక్కసాగరం గ్రామంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని వేద పండితులు వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్తలు పి.లక్ష్మిరెడ్డి, పి. రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు వేద పండితులు పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక రథంపై ఆసీనులను చేసి ప్రభోత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లకు రథోత్సవం, పల్లకి ఉత్సవం నిర్వహించారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ ధర్మకర్తలు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా భక్తుల కోరిక మేరకు రాత్రి గ్రామంలో షష్ఠమాంకములు అనే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# రాష్ట్ర బడ్జెట్ పై సర్వత్రా హర్షం

దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ రూపకల్పన

బలహీన వర్గాల ఆకాంక్షాలకు అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు

మీడియా సమావేశంలో టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా, భవిష్యత్ కు భరోసా ఇచ్చేలా బడ్జెట్ ఉందని యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. 2026-2027 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మీడియా సమావేశంలో ఎరిక్షన్ బాబు మాట్లాడారు. స్వర్ణాంధ్ర – 2047 లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా వేసిన బలమైన అడుగు ఈ బడ్జెట్ అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, జల వనరులు, రహదారులు, పట్టణ పరిపాలన, పర్యాటకం వంటి శాఖలకు భారీగా నిధులు కేటాయించడం అభివృద్ధి, సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ముఖ్యంగా బడ్జెట్ లో సాగునీటి రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ రూ.18,224 కోట్లు కేటాయించడం శుభ పరిణామమని, వెలుగొండ ప్రాజెక్టు కల త్వరలోనే సాకారమవుతుందని అన్నారు. సామాన్యుల అవసరాలు మొదలు రాష్ట్ర దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకు నిధుల కేటాయింపుపై బడ్జెట్ లో ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. బడ్జెట్ కేటాయింపుల ద్వారా పీపుల్స్ ఫస్ట్ అనే వాస్తవికతను ప్రజల కళ్లకు కట్టారని అన్నారు. బడుగు బలహీనవర్గాల ప్రజల ఆకాంక్షలను ఆవిష్కృతం చేసేలా బడ్జెట్ రూపొందించిన మంత్రి పయ్యావుల కేశవ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎరిక్షన్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్లో జగ్గంపేట నియోజకవర్గానికి మొండిచేయి

సుమారు 200 కోట్ల అవినీతి చేయడంతో బడ్జెట్లో నిధులు కేటాయించకపోయినా మాటల్లేవ్..

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చండి

పాటంశెట్టి సూర్యచంద్ర



**కిర్లంపూడి, ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల ముందు గత ప్రభుత్వానికి,కూటమి ప్రభుత్వానికి తేడా చూపిస్తామని ప్రతి:మహిళలకు ప్రతి నెల రూ.1500,నిరుద్యోగులకు ప్రతి నెల రూ.3000 నిరుద్యోగ భృతి,ఎస్సీ,ఎస్టీ,బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ మొదలగు అనేక రకాల వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో పాటు జగ్గంపేట నియోజకవర్గంలో జగ్గంపేట ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కిర్లంపూడి సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కూటమి ప్రభుత్వం గెలిచిన వెంటనే ఏలేరు ఆధునికరణకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని,ఏలేరు నదిపై శృంగరాయునిపాలెం,కృష్ణవరం బ్రిడ్జి నిర్మిస్తామని, మల్లవరం ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని, కిర్లంపూడి,గండేపల్లి గోకవరం మండల కేంద్రాలలో డిగ్రీ కళాశాలలు మంజూరు చేయించి భవనాలు నిర్మిస్తామని, గోకవరంలో ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తామని, గోకవరం మండలానికి సత్య సాయి డ్రింకింగ్ వాటర్ పునర్నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఇంకా మరెన్నో ఎన్నికల హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత రెండు బడ్జెట్లు పూర్తి అయ్యినా మూడో బడ్జెట్లో కూడా నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరమని ఎన్నికల హామీలు నెరవేర్చడంలో స్థానిక జ్యోతుల నెహ్రూ విఫలమయ్యారని,మట్టి,ఇసుక మాఫియాలో సఫలమయ్యారని,సుమారు 200 కోట్ల రూపాయలు మట్టి, ఇసుక అక్రమ రవాణా ద్వారా అవినీతి జరిగిందని సూర్యచంద్ర ఆరోపించారు.నిజాయితీగా పనిచేసే వారికి నిధులు మంజూరు జరుగుతాయని, అవినీతి అక్రమాలు చేసేవారికి గట్టిగా మాట్లాడే అవకాశం,ప్రశ్నించే అవకాశం ప్రభుత్వంలో చాలా తక్కువ ఉంటుందని సూర్యచంద్ర తెలిపారు.అవినీతి రహిత జగ్గంపేట నియోజకవర్గ సాధన కోసం,అభివృద్ధితో కూడిన ఆదర్శ జగ్గంపేట నియోజకవర్గ సాధన కోసం శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కృషి చేయాలని సూర్యచంద్ర కోరారు. 2029లో మీ కుమారుడు,మీరు ఎమ్మెల్యేలుగా గెలవడం కోసం చేసే ప్రయత్నాల కంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి నిరంతర ప్రయత్నం చేయాలని సూర్యచంద్ర ఎమ్మెల్యే నెహ్రూకి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలతోనూ,సామాజిక వేత్తలతోను కలిసి అవినీతి నిర్మూలన కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నికల హామీల అమలు కోసం పోరాట కార్యాచరణ ఏర్పాటు చేయడం జరుగుతుందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.

# స్వామి అమ్మవార్ల రథోత్సవం వైభవంగా నిర్వహణ

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పర్యవేక్షణలో ఘనంగా రథోత్సవం















**శ్రీశైలంఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల రథోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవోపేతంగా, కనుల పండుగగా నిర్వహించబడింది. వేలాది మంది భక్తులు పాల్గొని హర హర మహాదేవ" నినాదాలతో క్షేత్రాన్ని మార్మోగించారు. ఉత్సవ మూర్తులైన స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణలతో రథంపై ప్రతిష్టించి ఆలయ ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి రథోత్సవానికి ముందుగా రథాంగపూజ, రథాంగహోమం, రథాంగబలి కార్యక్రమాలు ఆగమశాస్త్ర విధానానుసారం నిర్వహించబడ్డాయి. రథాంగబలి కార్యక్రమంలో వసంతంతో నింపిన గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నం రాశి)లను సాత్వికబలిగా సమర్పించడం జరిగింది. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను రథంపైకి వేంచేబు చేయించి వేదఘోషాలు, మంగళవాయిద్యాలు, శివనామస్మరణల మధ్య రథోత్సవం ప్రారంభమైంది. భక్తులు హారతులతో, జైజైధ్వనులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని శాస్త్రోక్త విశ్వాసం. రథోత్సవాన్ని పురస్కరించుకొని రథాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. బంతి, చామంతి, గులాబీలు, కాగడాలు, కనకాంబరాలు, చాందిని, గ్లాడియోలస్, కార్నియా, ఆస్టర్స్ తదితరంగా మొత్తం 11 రకాల సుగంధ పుష్పాలతో రథాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. రాత్రివేళ వెలుగుల కాంతుల్లో రథం మరింత ఆకర్షణీయంగా కనువిందు చేసాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి రథోత్సవ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవ మార్గమంతా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించబడింది. ట్రాఫిక్‌ను సమర్థవంతంగా మళ్లిస్తూ భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ వివిధ శాఖల మధ్య సమన్వయం చేస్తూ సేవా కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. భక్తులకు అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదాల పంపిణీ, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా సూచనలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ రథోత్సవం శ్రీశైల క్షేత్ర మహిమను మరింత చాటిచెప్పింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని దైవానుగ్రహం పొందారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో చేపట్టిన విస్తృత ఏర్పాట్లతో ఉత్సవం విజయవంతంగా ముగిసింది.

## ప్రమాదవశాత్తు యువకుడు మృతి

ఎస్ఐ. టి. అనిల్ కుమార్.




**(రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం మధ్యాహ్నం చెరుకుపల్లి శివారులో చోటుచేసుకుంది. ఎస్సై అనిల్ కుమార్ వివరాలు ప్రకారం గుల్లపల్లి గ్రామానికి చెందిన కామినేని అచ్చయ్య తండ్రి కృష్ణ సోమవారం మధ్యాహ్నం మోటార్ బైక్ పై గోవాడ తిరునాళ్లకు వెళ్లి వస్తు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందాడు. మృతుడు అచ్చయ్య స్థానిక టింబర్ డిపోలో వడ్రంగి గా పనిచేస్తున్నాడు. అచ్చయ్యకు భార్య ,కుమారుడు ఉన్నారు. కుటుంబ యజమాని మృతి చెందడంతో భార్య, కుమారుడు రోదన స్థానికులను కలచివేసింది. ప్రమాద సమయంలో అచ్చయ్య తోపాటు ఉన్న మరో యువకుడు సుధాకర్ కు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి సంబంధించి ఎస్ఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పేటలో ఉచిత సంతాన సాఫల్య శిబిరం ప్రారంభం




**చిలకలూరిపేట ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు కిమ్స్ ఫెర్టిలిటీ ఐవీఎఫ్ సెంటర్ ఆధ్వర్యంలో డా.ముప్పాళ్ళ హనుమంతరావు, డా.శైలజ చంద్ర ఆసుపత్రి, జానకి నర్సింగ్ హోంలో ప్రతి నెల మొదటి, మూడో సోమవారాలు ఉచిత సంతాన సాఫల్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ సంతాన సాఫల్య నిపుణురాలు డా.గురిజాల శిరీష వైద్య పరీక్షలు చేసి, తగిన సూచనలు, సలహాలు ఉచితంగా అందిస్తారని డా.ముప్పాళ్ళ హనుమంతరావు తెలిపారు.ఈ నేపథ్యంలో సోమవారం తొలిసారిగా ఆసుపత్రిలో శిబిరం జరిగిందని ఆయన వివరించారు.వృత్తి అనుభవంతో కూడిన డా.శిరీష సేవలను అవసరమైన దంపతులు వినియోగించుకోవాలని డా.ముప్పాళ్ళ కోరారు. ఈ సందర్భంగా డా.శిరీషను డా.ముప్పాళ్ళ హనుమంతరావు, డా.శైలజ చంద్ర అభినందించారు.

## వావ్.. తిన్న తర్వాత నడిస్తే ఇన్ని లాభాలా..? వెంటనే మొదలు పెట్టేయండి మరీ..!




ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. భోజనం చేసిన తర్వాత చాలామంది నిద్రపోతుంటారు..కానీ, ఇది మంచి అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు నడిస్తే ఆరోగ్య ప్రయోజనాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. భోజనం తర్వాత నడక బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తిన్న వెంటనే నడవడం వల్ల క్యాలరీలు తగ్గిపోతాయి. ఇలా చేయడం వల్ల బరువు పెరగకుండా ఉంటారు. భోజనం తర్వాత 10నిమిషాలు వాకింగ్ చేయటం వల్ల రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది గుండెను బలపర్చడమే కాకుండా హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జీర్ణ ఆరోగ్యం కూడా బాగుంటుంది పోషకాలు అందుతాయి. తిన్న తర్వాత నడవడం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. షుగర్ కూడా హఠాత్తుగా పెరగకుండా ఉంటుంది. తిన్న తరువాత వాకింగ్ చేయటం వల్ల ఆహారం కూడా తేలిగ్గా జీర్ణం అయిపోతుంది. రక్త ప్రసరణ కూడా మెరుగవుతుంది. తద్వారా మీ గుండె ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. ఇలాంటి సాధారణ వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి ఒత్తిడిని తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న తర్వాత నడవటం వల్ల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. కండరాలు, కీళ్లను బలపర్చడంలో చాలా బాగా సహాయపడుతుందని చెబుతున్నారు.

## బీర్, విస్కీ తాగుతూ ఇలాంటి ఫుడ్ తింటున్నారా..? అయితే, మీ ఆరోగ్యానికి యమ డేంజర్..



మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. ప్రస్తుత రోజుల్లో మద్యం అలవాటు ఒక స్టేటస్ సింబల్‌గా భావిస్తుటారు చాలా మంది. పార్టీలు, విందు, వినోదం, విషాదం సందర్భం ఏదైనా సరే..ముందు మందు ఉండాల్సిందే. మద్యం అలవాటు అనేది ఇప్పుడు చాలా మందికి ఒక సాధారణ అలవాటుగా మారిపోయింది. అయితే, మద్యం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలుసు. అయినా చాలా మంది దీనికి బానిసలుగా మారుతున్నారు. ఇకపోతే, మద్యం తాగుతూ ఏదో ఒక మంచింగ్ తీసుకోవటం కూడా దాదాపు అందరూ చేస్తుంటారు. అలా తాగుతున్న సమయంలో తినకూడని ఆహారాలు తినడం వల్ల అనేక రకాల ఇబ్బందులు పడుతుంటారు.. అయితే, మద్యం తాగుతూ కొన్ని ఆహారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగేటప్పుడు మంచింగ్‌లో ఎలాంటి పదార్థాలు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించే సమయంలో కొందరు పాలు తాగుతూ ఉంటారు. నిజానికి ఇలా చేయడం అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరికొంతమంది పాలతో తయారు చేసిన పదార్థాలను కూడా తింటూ ఉంటారు. ఇలాంటివి తినడం కూడా ఆరోగ్యానికి మంచికాదని నిపుణులు చెబుతున్నారు. మద్యం తాగుతున్న సమయంలో ఇలాంటివి తినటం మానుకోవాలని చెబుతున్నారు. అలాగే, మద్యం తాగేటప్పుడు, ద్రాక్ష పండ్లను కూడా అస్సలు తినవద్దు అని చెబుతున్నారు. మద్యం తాగుతూ ఎట్టి పరిస్థితుల్లో జీడిపప్పుతో తయారుచేసిన ఆహారాలు, వేరుశనగలను తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇలాంటివి తినడం వల్ల గ్యాస్టిక్ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని చెబుతున్నారు. మరి కొంతమంది అయితే మందు తాగే క్రమంలో వేయించిన ఆహారాలు కూడా తీసుకుంటూ ఉంటారు.. ఇలాంటి ఆహారాల వల్ల మరిన్ని అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకున్నట్టే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు మందు తాగే వారు తప్పకుండా వీటిని దృష్టిలో పెట్టుకొని తినకుండా ఉండడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## గులకరాళ్లపై వాకింగ్ చేస్తే ఇన్ని లాభాలా..? ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



ఒళ్లంతా చెమటలు పట్టేలా కొంత మంది నడిస్తే అసలు ఏ మాత్రం అలిసిపోకుండా ఇంకొందరు నడుస్తుంటారు. మరికొందరు కాళ్లకు చెప్పులు, షూస్ వేసుకుని నడుస్తుంటారు. ఇంకొందరు చెప్పులు లేకుండా నడుస్తుంటారు. ఇలా వాకింగ్ విధానంలో దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. కానీ, గులకరాళ్లపై నడిస్తే ఏమౌతుందో తెలుసా..? ఇటీవలి కాలంలో ప్రజలందరికీ ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. మంచి ఆరోగ్యం కోసం సరైన ఆహారంతో పాటుగా వ్యాయామం, ధ్యానం, యోగ వంటివి కూడా అలవాటు చేసుకుంటున్నారు. రోగాల బారిన పడకుండా ఉండేందుకు మరికొందరు వాకింగ్, జిమ్ కి వెళ్లి రకరకాల వర్కౌట్స్ చేస్తున్నారు. కానీ, ఎక్కువ మంది మాత్రం వ్యాయామం కోసం వాకింగ్ చేస్తుంటారు. ఇలా వాకింగ్‌లో కొంత మంది చాలా వేగంగా నడుస్తారు. మరి కొంత మంది చాలా నెమ్మదిగా నడుస్తుంటారు. ఒళ్లంతా చెమటలు పట్టేలా కొంత మంది నడిస్తే అసలు ఏ మాత్రం అలిసిపోకుండా ఇంకొందరు నడుస్తుంటారు. మరికొందరు కాళ్లకు చెప్పులు, షూస్ వేసుకుని నడుస్తుంటారు. ఇంకొందరు చెప్పులు లేకుండా నడుస్తుంటారు. ఇలా వాకింగ్ విధానంలో దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. కానీ, గులకరాళ్లపై నడిస్తే ఏమౌతుందో తెలుసా..? వాకింగ్‌లో అనేక పద్ధతులు ఉన్నాయి. అయితే, గులకరాళ్లపై కాళ్లకు చెప్పులు లేకుండా నడవటం వల్ల మనం ఊహించని లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గులక రాళ్లపై నడక వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీంతో శరీరంలోని విషాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. ఇది సాధారణంగా వ్యాయామంలా పనిచేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రోజువారీ గులకరాళ్ళతో నడవడం వల్ల వృద్ధులలో రక్తపోటు తగ్గుతుంది. గులకరాళ్లపై నడిస్తే బరువు తగ్గే ప్రక్రియ వేగవంతం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. గులకరాళ్లపై ఎలాంటి చెప్పులు, షూస్ లేకుండా నడవడం వల్ల పాదాల్లోని నాడీ ముద్రలను ఉత్తేజితం చేసి రక్త ప్రసరణను పెంచుతుంది. పాదాల నొప్పులు, మోకాళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. రుమాటిక్ వ్యాధులను నివారిస్తుంది. ఇది ఒక విధంగా ఎలాంటి ఖర్చు లేకుండా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ప్రకృతి వైద్యంలా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాబట్టి, అందుబాటులో ఉన్నవారు ప్రతి రోజు 10 నిమిషాలు గులకరాళ్లపై నడవటం అలవాటు చేసుకోవటం మంచిదని నిపుణులు చెబుతున్నారు.





## అల్లుగుండులో హమాలి యూనియన్ ఏర్పాటు-సిఐటియు




వెల్దుర్తి ఫిబ్రవరి 16 (అఖండ భూమి న్యూస్) : వెల్దుర్తి మండలం అల్లు గుండు గ్రామంలో సిఐటియు అనుబంధ హమాలి యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా హైవే పక్కలో సిఐటియు జెండాను సంఘం జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ ఎన్ రాజు, జిల్లా నాయకులు నగేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి సంఘటితంగా ఉండడానికి సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడాన్ని అభినందించారు. నేడు కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల కార్మికులను ఐక్యంగా ఉండనీయకుండా విచ్చిన్నం చేయడానికి కుట్రలు చేస్తుంటే ఇలాంటి తరుణంలో కార్మికులు ఐక్యంగా ఉండడం కోసం సిఐటియు జెండా కిందికి రావడం అభినందనీయమని తెలిపారు. రాబోయే కాలంలో కార్మికులు రైతులు మరియు యజమానులతో ఘర్షణ వాతావరణం లేకుండా పనులు చేయాలని, క్రమశిక్షణతో ఉక్కు పట్టుదలతో ఐక్యంగా ఉండి పని చేసుకోవాలని తెలిపారు. కార్మికులు రైతుల శ్రమ వల్లే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అలాంటి కార్మికులను గౌరవించి కార్మికులకు ఉపయోగపడే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో ఆ సంగటిత రంగంలో పని చేస్తున్న హమాలి కార్మికులకు కూడా రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో సిఐటియు జెండా కింద ఉన్న అన్ని యూనియన్లు కలిసి ఐక్య ఉద్యమాలను నిర్వహిస్తూ రైతులు చేసే ఉద్యమాలకు కూడా బాసటగా నిలిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సిఐటియు సంఘం అంటే క్రమశిక్షణ కలిగిన సంఘం అని ఆ క్రమశిక్షణను అందరూ పాటించాలని తెలిపారు. సంఘం నిబంధనలను, నియమాలను అందరూ పాటించాలని తెలిపారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా, కార్మిక హక్కులకు భంగం కలిగిన సిఐటియు ముందుండి పనిచేస్తుందని తెలిపారు. రాబోయే కాలం ఐక్య పోరాటాల ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ రద్దు, విత్తన చట్టం 2025 రద్దు, విద్యుత్ చట్టం 2025 రద్దు కోసం హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సి గురు శేఖరు, మహమ్మద్ రఫీ, మధు, మండల ఉపాధ్యక్షులు మారెన్న, సీనియర్ నాయకులు కే రాముడు, గ్రామ పెద్దలు దశరథుడు, జి శివన్న, బాల మద్దయ్య, శివ, నాగమద్దయ్య, అల్లుగుండు హమాలి యూనియన్ నాయకులు ఎల్లా కృష్ణ, డి కృష్ణ, చిలిపి కృష్ణ, వెంకటేశ్వర్లు ఎల్లయ్య యాకోబు రాముడు 81 మంది హమాలీ కార్మికులు, ఉలిందకొండ, వెల్దుర్తి బజార్ హమాలి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## దేశంలోకి కరోనా కొత్త వేరియంట్.. లక్షణాలను గుర్తించడం ఎలా?












దేశంలో మరోసారి కరోనా మహమ్మారి కలవరం సృష్టిస్తోంది. తాజాగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు నమోదవుతున్నాయి. ఇటీవలే సింగపూర్, హాంకాంగ్‌లో కేసులు నమోదు కాగా.. తాజాగా భారత్‌లో కూడా ఈ కొత్త కేసులు నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా ముంబై, చెన్నై, కర్ణాటక, అహ్మదాబాద్ నగరాల్లో కేసులు నమోదవుతున్నాయి. ప్రస్తుతం మహారాష్ట్రంలో 45, కర్నాటకలో 35, ఢిల్లీలో 27 కరోనా యాక్టివ్ కేసులున్నాయి. దేశంలో మరోసారి కరోనా మహమ్మారి కలవరం సృష్టిస్తోంది. తాజాగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు నమోదవుతున్నాయి. వీటితో పాటు ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.5 అనే వేరియంట్స్ కూడా వ్యాప్తి చెందుతున్నట్టు కొన్ని నివేదికల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం భారత్‌లోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్ వంటి నగరాల్లో ఈ కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగుతున్నట్లు సమాచారం. దేశంలో మరోసారి కరోనా మహమ్మారి కలవరం సృష్టిస్తోంది. తాజాగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కేసులు నమోదవుతున్నాయి. వీటితో పాటు ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.5 అనే వేరియంట్స్ కూడా వ్యాప్తి చెందుతున్నట్టు కొన్ని నివేదికల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం భారత్‌లోని ముంబై, చెన్నై, అహ్మదాబాద్ వంటి నగరాల్లో ఈ కరోనా కొత్త వేరియంట్ కేసులు పెరుగుతున్నట్లు సమాచారం.

1 / 5

ఈ కరోనా కొత్త వేరియంట్ పెరుగుదలకు ప్రధాన కారణాలు చూసుకుంటే ప్రజల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం, ఈ కొత్త వెరియంట్‌కు అధిక వ్యాప్తి సామర్థ్యం కలిగి ఉండటం. ఈ రెండు కారణాల వల్ల ఈ కేసులు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఈ కరోనా కొత్త వేరియంట్ పెరుగుదలకు ప్రధాన కారణాలు చూసుకుంటే ప్రజల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం, ఈ కొత్త వెరియంట్‌కు అధిక వ్యాప్తి సామర్థ్యం కలిగి ఉండటం. ఈ రెండు కారణాల వల్ల ఈ కేసులు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి.

2 / 5

ఈ కరోనా కొత్త వేరియంట్ లక్షణాలనాలు కూడా ఇంతకుముందు వచ్చిన ఒమిక్రాన్ లక్షణాల మాదిరే ఉన్నాయి. ప్రధానంగా గొంతు నొప్పి, దగ్గు, అలసట, జ్వరం వంటి లక్షణాలుగా కనిపిస్తాయి. అయితే, ఇంతకు ముందు కరోలా లక్షణాలైన రుచి, వాసన కోల్పోవడం వంటి లక్షణాలు ఈ కొత్త వేరియంట్లలో అంతలా గా కనిపించట్లేదని వైద్యులు చెబుతున్నారు. ఈ కరోనా కొత్త వేరియంట్ లక్షణాలనాలు కూడా ఇంతకుముందు వచ్చిన ఒమిక్రాన్ లక్షణాల మాదిరే ఉన్నాయి. ప్రధానంగా గొంతు నొప్పి, దగ్గు, అలసట, జ్వరం వంటి లక్షణాలుగా కనిపిస్తాయి. అయితే, ఇంతకు ముందు కరోలా లక్షణాలైన రుచి, వాసన కోల్పోవడం వంటి లక్షణాలు ఈ కొత్త వేరియంట్లలో అంతలా గా కనిపించట్లేదని వైద్యులు చెబుతున్నారు.

3 / 5

అయితే ఈకొత్త వేరియంట్ ప్రధానంగా శ్వాసకోశపైనే ఎక్కువ ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇకి కూడా సీజనల్ ఫ్లూ వ్యాధుల మాదిరే వస్తూ పోతూ ఉంటాయని.. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే ఇది మనపై ఎక్కువ ప్రభావం చూపదని చెబుతున్నారు. అయితే ఈకొత్త వేరియంట్ ప్రధానంగా శ్వాసకోశపైనే ఎక్కువ ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇకి కూడా సీజనల్ ఫ్లూ వ్యాధుల మాదిరే వస్తూ పోతూ ఉంటాయని.. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే ఇది మనపై ఎక్కువ ప్రభావం చూపదని చెబుతున్నారు.

4 / 5

అయితే ప్రజలు ఈ కొత్త వేరియంట్ల బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తులు తీసుకోవడం ముఖ్యం అంటున్నారు వైద్య నిపుణులు

ముఖ్యంగా, రద్దీ ప్రదేశాలు, ఇండోర్ ప్రదేశాల్లో మాస్కులు పెట్టుకోవడం, చేతులను తరచుగా శుభ్రం చేసుకోవడం, సానీటైజర్లు వాడటం వంటివి పాటించాలంటున్నారు. అనారోగ్యంగా అనిపిస్తే కచ్చితంగా వైద్య సలహా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అనారోగ్యంతో ఉన్నవారు, వృద్ధులు ఉంటే బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ప్రజలు ఈ కొత్త వేరియంట్ల బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తులు తీసుకోవడం ముఖ్యం అంటున్నారు వైద్య నిపుణులు ముఖ్యంగా, రద్దీ ప్రదేశాలు, ఇండోర్ ప్రదేశాల్లో మాస్కులు పెట్టుకోవడం, చేతులను తరచుగా శుభ్రం చేసుకోవడం, సానీటైజర్లు వాడటం వంటివి పాటించాలంటున్నారు. అనారోగ్యంగా అనిపిస్తే కచ్చితంగా వైద్య సలహా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే అనారోగ్యంతో ఉన్నవారు, వృద్ధులు ఉంటే బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## న్యాచురల్ బ్రహ్మాస్త్రం.. చిన్న ముక్క తిన్నా చాలు.. చింతలేకుంగా జీవించొచ్చట..



అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. అల్లంలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి.. అందుకే దీనిని సహజ ఔషధంగా పేర్కొంటారు. అల్లం వంట రుచిని పెంచడంతోపాటు.. ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మసాలా దినుసైన అల్లం చిన్న ముక్కను పచ్చిగా నమలి తినొచ్చు.. ఇంకా అల్లం నీటిని త్రాగడం లేదా హెర్బల్ టీ, మామూలు టీతో రెగ్యులర్ గా తీసుకోవచ్చు.. వాస్తవానికి మసాలా దినుసు అల్లం మన వంటగదిలో ఒక ముఖ్యమైన భాగం.. అల్లం సహాయంతో అనేక రకాల వంటకాల రుచిని పెంచవచ్చు.. ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.. శరీరాన్ని రిపేర్ చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు వివరిస్తున్నారు. అల్లం తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయి..? ఆయర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ కథనంలో తెలుసుకోండి..

**అల్లంలో ఎన్నో పోషకాలు..**

అల్లంలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అల్లంలో జింజెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాల మంది.. దీంతోపాటు విటమిన్ బి3, విటమిన్ బి6, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫోలేట్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, నియాసిన్ వంటి పోషకాలు కూడా ఉన్నాయి..

**అల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలివే..**

1. అల్లంలో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.. దీని కారణంగా జీర్ణక్రియ ప్రక్రియ సజావుగా సాగడంతోపాటు.. గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను నివారిస్తుంది.
2. అల్లం విటమిన్ సి కి మంచి మూలం.. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇది వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది.
3. అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తాయి.
4. అల్లం క్రమంగా తినడం వల్ల.. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.
5. అల్లం వేడిని ఉత్పత్తి చేసి.. జలుబు, దగ్గును నివారించడంలో సహాయపడుతుంది.
6. అల్లం రెగ్యులర్ గా తీసుకోవడం మంచిది.. ఇది మధుమేహ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది.
7. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఆర్థరైటిస్ రోగులకు ఉపశమనం కలిగిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
8. అల్లం తీసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది.. ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వంటి మానసిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.
9. ఉదయాన్నే అల్లం లేదా అల్లం నీటిని తీసుకోవడం చాలా మంచిది
10. అయితే.. అల్లం ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు.. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే.. అల్లం తీసుకునే ముందు వైద్య నిపుణులను సంప్రదించండి..

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559